

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 3, ఆగష్టు 2025 16 పేజీలు


## మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు


ఫోన్ ట్యాపింగ్, నటి సమంత కేటీఆర్ విషయంలో ఆరోపణ

న్యాయ స్థానాన్ని ఆశ్రయించిన మాజీ మంత్రి కేటీఆర్.. కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలన్న న్యాయ స్థానం



2వ పేజీలో...

# డుమ్మాకు ఇక చెక్




2 లో..

**సమయపాలన పాటించేలా చర్యలు.. ఉపాధ్యాయుల వివరాలు యాప్‌లో నమోదు**

**కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ .. వైద్య ఆరోగ్యశాఖలో అమలుకు చర్యలు**

మహబూబాబాద్ ప్రతినిధి ప్రభాతవార్త : ఏ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులైన, ఉపాధ్యాయులైన సమయపాలన పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆలస్యంగా విధులకు హాజరవుతే సమస్యలు ఉత్పన్నమవుతాయి. బాధ్యతాయుతమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందాలంటే సమయపాలన పాటించాలి. పలుచోట్ల ఉపాధ్యాయులు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయులకు ముఖ హాజరు ను ప్రవేశపెట్టారు. విధులకు ఆలస్యంగా రాకుండా ఉండేందుకు డుమ్మా కొట్టకుండా ఉండేందుకు గాను ఫేస్ రికగ్నిషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

---

### సమిష్టి కృషికి లభించిన

## అరుదైన గౌరవం..

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ - నీతి అయోగ్ అవార్డులు జిల్లాకు రావడం పట్ల కలెక్టర్ హర్షం.. - రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన జిల్లా - గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్న కలెక్టర్



2వ పేజీలో...

### అన్నదాతకు అండగా

## ఆదివాసి నవ నిర్మాణ సేన..

ఆదివాసీ నవనిర్మాణ సేన సౌజన్యంతో రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు..

నూతన సాగు పద్ధతులపై అవగాహన కల్పించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు..

రైతులకు అండగా ఉంటున్న ములుగు జిల్లా వ్యవసాయ శాఖా..

క్రిస్టల్ కంపెనీ ఆధ్వర్యంలోఎరువులు, పురుగు మందుల వినియోగంపై సలహాలు..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త : ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలలో వివిధ రకాల పంటల సాగుచేస్తూ కొంతకాలంగానకిలీ విత్తనాలు, ఎరువులు పురుగు ముందులు వినియోగంతో ఏజెన్సీ రైతులు మోస పోతున్నారు.



16వ పేజీలో...

### విద్యార్థులకు నాణ్యమైన

## భోజనం అందించాలి

సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్



2వ పేజీలో...

### ప్రతిభకు

## పట్టం..

**అద్భుతమైన కృషికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు పురస్కారం**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక సూచికల సంతృప్తత కోసం అద్భుతమైన కృషికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు పురస్కారం దక్కింది.



2వ పేజీలో...

# డుమ్మాకు ఇక చెక్

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వము ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమాన్ని ఈనెల 1న ప్రారంభించారు. శనివారం కూడా ఉపాధ్యాయుల మొబైల్ ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేయిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే పలు శాఖల్లో బయోమెట్రిక్ విధానము అమలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఉదయము కార్యాలయాలకు చేరుకోగానే బయోమెట్రిక్ వేయాలి. తిరిగి విధులను వెళ్లేటప్పుడు బయోమెట్రిక్‌లో భాగంగా వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పలు శాఖల్లో అమలు జరుగుతుంది. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులకు కూడా ఫేస్ రికగ్నిషన్ అమలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు నేరుగా తమ సెల్ఫోన్లో ఆన్లైన్ విధానంలో హాజరు నమోదు చేసుకునేలా టీ జి ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో ప్రత్యేక యాప్ రూపొందించారు. ఈ విధానాన్ని ఈనెల 1న అమలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఉపాధ్యాయులు తమ వివరాలను యాప్ లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మొదటిరోజు సాంకేతిక సమస్యల కారణంగా ఉపాధ్యాయులంతా తమ వివరాలను నమోదు చేయడంలో ఇబ్బంది ఏర్పడడంతో శనివారము నమోదు చేశారు. గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఫేస్ రికగ్నిషన్ యాప్ ఉపయోగించి విద్యార్థుల హాజరు శాతాన్ని నమోదు చేస్తున్నారు. అదే తరహాలో ఉపాధ్యాయుల కూడా ప్రవేశపెట్టారు. విద్యాశాఖ కార్యాలయాల్లో ఉద్యోగులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ముఖ గుర్తింపు హాజరు అమలు చేసేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మున్సిపల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ లలో ఈ విధానము అమలు చేస్తున్నారు. జిల్లాలో ఆయా విద్యాసంస్థల్లో బోధన, బోధ నేతర సిబ్బంది 3వేల మందికి పైగా పనిచేస్తున్నారు. వీరంతా తమ మొబైల్ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకుని ఉద్యోగ వివరాలతో రిజిస్టర్ చేసుకొని లాగిన్ కావాలి. యాప్ ఇన్స్టాలేషన్ సమయంలో కార్యాలయము పాఠశాల ఆవరణ లాంగిట్యూడ్ లాటిట్యూడ్ లను టెక్నీషియన్ అప్లోడ్ చేస్తారు. ఒక్కసారి లాగిన్ అయిన తర్వాత యాప్ ప్రతిరోజు వినియోగించవచ్చు. ఉద్యోగి, ఉపాధ్యాయుడు కార్యాలయానికి, పాఠశాలకు చేరుకోగానే యాప్ ఓపెన్ చేసి క్లాక్ ఇన్ అనే ఆప్షన్ నొక్కితే సదరు ఉద్యోగి వచ్చిన సమయం ఆన్లైన్ లో సంబంధిత పర్యవేక్షణ అధికారికి చేరుతుంది. విధుల నిర్వహణ సమయము ముగిసిన తర్వాత వెళ్లేముందు క్లాక్ అవుట్ అనే ఆప్షన్ పై టచ్ చేస్తే ఉద్యోగి, ఉపాధ్యాయుడు కార్యాలయాన్ని, పాఠశాలను విడిచి వెళ్లే సమయాన్ని పనిగంటలను లెక్కించి తిరిగి సంబంధిత పర్యవేక్షణ అధికారి ఆన్లైన్లో చేరుతుంది. ఈ విధంగా ప్రతిరోజు ఉద్యోగులు ఉపాధ్యాయులు చేయాల్సి ఉంటుంది. లేని పక్షంలో విధులకు హాజరు కాలేదని తేలిపోతుంది. మెరుగైన, ఉత్తమ బోధనే లక్ష ్యంగా ప్రభుత్వము ఈ విధానాన్ని అమలు చేస్తుంది. ఉపాధ్యాయులు పనిచేసే చోట నివాసం ఉండకుండా ఇతర ప్రాంతాల నుంచి నిత్యం వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో కొంత ఆలస్యం అవుతుంది. సమయానికి విధులకు హాజరు కావడంలేదని విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి.

ఈ క్రమంలోనే సకాలంలో విధులకు హాజరయ్యేలా ముఖ హాజరు గుర్తింపు అమలు చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులంతా యాప్ లో తమ వివరాలను నమోదు చేసుకుంటున్నారు. విద్యాశాఖ ఈ విధానాన్ని సమర్థవంతంగా మరింత పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, ఇతర సిబ్బంది కూడా ఫేస్ రికగ్నిషన్ విధానాన్ని ఆగస్టు ఒకటి నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. కానీ ఇంకా ప్రారంభం కాలేదు. వైద్యులు, సిబ్బంది సకాలంలో ఆసుపత్రులకు వచ్చి రోగులకు వైద్య సేవలు అందించేలా మరింత బాధ్యతను పెంచేలా ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు వైద్యశాఖ అధికారులు నిర్ణయించారు. ముఖ గుర్తింపు హాజరును ఆసుపత్రులలో కూడా అమలు చేయాలని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ముఖ గుర్తింపుకు సంబంధించి పరికరాలు రాకపోవడంతో అమలు లో జాప్యం జరుగుతుంది. రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను ఫేస్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. సమయాన్ని పాటించక తప్పదు. లేనిపక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పరికరాలు రాగానే వైద్య ఆరోగ్యశాఖలో కూడా ముఖ గుర్తింపు హాజరు అమలు చేయనున్నారు. అత్యవసర సేవలు అందించడమే వైద్యశాఖ ప్రధాన బాధ్యత. సకాలంలో రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు సమయానికి అందించాలి. ఎంత మాత్రం నిరక్ష ్యం చేసిన రోగులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ క్రమంలోనే ఫేస్ రికగ్నిషన్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు వైద్యారోగ్య శాఖ ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

### సమిష్టి కృషికి లభించిన

# అరుదైన గౌరవం..

- -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- -నీతి అయోగ్ అవార్డులు జిల్లాకు రావడం పట్ల కలెక్టర్ హర్షం..
- -రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన జిల్లా
- -గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్న కలెక్టర్

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొన్నారు. ఈ అవార్డులు నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆస్పిరేషనల్ జిల్లాలు మరియు ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన జిల్లాలు, మండలాలను ఎంపిక చేసినట్లు గవర్నర్ తెలిపారు. సంపూర్ణతా అభియాన్‌లో మెరుగైన ఫలితాలు సాధించినందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నీతి అయోగ్ అవార్డులు ప్రటించినట్లు తెలిపారు. నీతి ఆయోగ్ నిర్దేశించిన పారామీటర్లు మేరకు లక్ష ్య సాధలో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంతో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. నీతి అయోగ్ అవార్డులు జిల్లాకు రావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. సమిష్టి కృషికి లభించిన గౌరవమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి అయోగ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంపూర్ణతా అభియాన్ కార్యక్రమంలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధనలో ముందుందని ఆయన తెలిపారు. సంపూర్ణతా అభియాన్ లో భాగంగా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన మన జిల్లా మూడు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. జిల్లాలోని మహాముత్తారం, పలిమెల బ్లాక్స్‌ను యాస్పి రేషనల్ బ్లాక్‌గా ఎంపిక చేసి ఆయా మండలాల్లో చేస్తున్న అభివృద్ధికి మూడు అవార్డులు వచ్చినట్లు తెలిపారు. గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, పాఠశాలలకు విద్యుత్ సదుపాయం, స్వయం సహాయక సంఘాలకు వృత్తి శిక్షణ.కార్యక్రమాలు నిర్వహించడం, భూసార పరీక్షలు చేయడం, గర్భిణులను 100 శాతం ఏఎన్సీ నమోదులు చేయడం వంటి విభాగాల్లో మంచి ఫలితాలు సాధించడంతో జిల్లాకు సిల్వర్ మెడల్స్ ప్రకటించారని ఆయన తెలిపారు. చేసిన సేవలకు జిల్లాకు రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధిలో రోల్ మోడల్‌గా నిలిపేందుకు అన్ని శాఖలు అధికారులు సిబ్బంది



సమన్వయంతో కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ రామ కృష్ణా రావు, కార్యదర్శులు దాన కిషోర్, బుద్ధ ప్రకాష్ జ్యోతి, సెర్ప్ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టం..

**అద్భుతమైన కృషికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు పురస్కారం.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక సూచికల సంతృప్తత కోసం అద్భుతమైన కృషికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు పురస్కారం దక్కింది. సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన జిల్లా కలెక్టర్లను సత్కరించేందుకు శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అత్యుత్తమ పనితీరు కనబరిచిన జిల్లాల కలెక్టర్లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక పనితీరు సూచికల సంతృప్తతను సాధించడంలో విశేష కృషి చేసినందుకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఐఏఎస్ కు అవార్డు లభించింది.





### విద్యార్థులకు నాణ్యమైన

# భోజనం అందించాలి

**సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** హాస్టల్స్ విద్యార్థులకు నాణ్యమైన, మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ గాంధీనగర్ టీవీ టవర్ సమీపంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతిగృహం (బి), హనుమకొండ బాలసముద్రంలోని బాలికల కళాశాల వసతి గృహం (ఏ)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలకు సంబంధించిన వివిధ రకాల రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారి హాజరు శాతం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లలో ఉన్న కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులను పరిశీలించారు. విద్యార్థులకు ఏయే రోజులలో ఆహార పదార్థాలను అందించాలని తెలియజేసే మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ కార్యాలయాలు, కిచెన్, స్టోర్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డైనింగ్ హాలులో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాలకు సంబంధించిన వివరాలను సంబంధిత హాస్టల్ వార్డెన్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, తాజా కూరగాయలనే వంటలలో వినియోగించాలన్నారు. హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరును అందించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినప్పుడు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను నమోదు చేయాలన్నారు. హాస్టల్స్ లో రోజు అటెండెన్స్ తో పాటు వివిధ రికార్డుల నిర్వహణ తప్పనిసరిగా చేయాలన్నారు. హాస్టల్స్ లో సిబ్బంది ఒకరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ఏఎస్ డబ్ల్యూఓ కృష్ణ, వార్డెన్లు రవికుమార్, జయలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు

*ఫోన్ ట్యాపింగ్, నటి సమంత కేటీఆర్ విషయంలో ఆరోపణ*

*న్యాయ స్థానాన్ని ఆశ్రయించిన మాజీ మంత్రి కేటీఆర్*

*కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలన్న న్యాయ స్థానం*



**వరంగల్ క్రైం ఆగస్టు 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాధాయ శాఖ మంత్రి కొండా సురేఖకు అత్యున్నత న్యాయస్థానం షాకిచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో, నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్, నటి సమంత విడాకుల వివాదం వంటి అంశాలపై కేటీఆర్ పై నిరాధారమైన ఆరోపణలు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఈ ఆరోపణలు తన ప్రతిష్టకు భంగం కలిగించాయని పేర్కొంటూ కేటీఆర్ పరువు నష్టం దావాను దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో కొండా సురేఖ న్యాయవాది పలు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, కోర్టు వాటిని తోసిపుచ్చింది. కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ పోగుల వాదనలతో ఏకీభవించిన కోర్టు, కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని పేర్కొంటూ, 21వ తేదీలోపు కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని తీర్పునిచ్చింది.

# సర్వర్ సమస్యతో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను విడుదల చేయాలి

**-బిఆర్‌టియు నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్**

*నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త*



సర్వర్ సమస్యతో 2024 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికుల దరఖాస్తు చేసుకున్న క్లెయిమ్స్ పెండింగ్‌లను విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ అన్నారు. నిర్మాణ కార్మికుల కుటుంబాల ఖాతాలో డబ్బులు జమ చేయాలని కోరుతూ శనివారం వరంగల్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోదకి వినతిపత్రాన్ని శనివారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులు సహజ మరణ, ప్రమాదమరణం చెందితే వారి కుటుంబాలు కార్మిక సంక్షేమ బోర్డుకు సహాయం కోసం దరఖాస్తు చేసుకుంటే అప్పుడున అసిస్టెంట్ లేబర్ అధికారి, డీప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ అధికారులు దరఖాస్తులను పరిశీలించి తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకు పంపించారన్నారు. బోర్డు దరఖాస్తులను అప్రూవల్ చేసే సమయానికి సర్వర్ సమస్య వచ్చి దరఖాస్తులను తిరిగి జిల్లా లేబర్ అధికారికి పంపించి 7నెలలు గడుస్తున్న నేటికి ఆ ఫైళ్లను బోర్డు కు పంపకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు. ఎన్ని సార్లు ఈ సమస్యను దృష్టికి తీసుకుని పోయిన ఫలితం శున్యమన్నారు. ఇప్పటికైనా కార్మికులు దరఖాస్తులను పరిశీలన చేసి బోర్డు కు పంపి కార్మికుల కుటుంబాల ఖాతా లో డబ్బులు జామ చేయాలని హెచ్చరించారు. 10రోజుల్లో ఆదుకోకపోతే డీసీఎల్ కార్యాలయం ముందు కార్మిక కుటుంబాలతో కలిసి నిరాహార దీక్షలు చేస్తామన్నిరు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు బల్లె రవి, సమాకూరి రాజకుమార్, మొటూరి జీవన్, అన్నందాసు భాస్కర్, భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.




## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

*దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త*



రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయాధికారి మాధవి అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో పత్తి పంటలో శనివారం ఏరువాకసాగుబడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరిసాగు చేసే ముందు పచ్చిరొట్టె సాగుచేసన పెసర, జీలుగ పైర్లను పూతదశలో వేసుకొని నేలను కలియదున్నాలన్నారు. భూసారం పెంపుకోసం ఆవుపేడ మూత్రం వేయాలన్నారు. రైతులు సాగు చేసే ముందు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. వరి, పత్తి, మిరప మొక్కజొన్న పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి.సారంగం, ఈఏవో హనుమంతు రైతులు పాల్గొన్నారు.

## పండ్ల కూరగాయల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

*నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త*



పండ్ల, కూరగాయల వ్యాపారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. శనివారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుపైన వీధి వ్యాపారం చేస్తున్న పండ్ల, కూరగాయల దుకాణాలకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలని అట్టి షాపులను కోర్టు ప్రహరీ గోడను ఒక పది ఫీట్లు సెట్ బ్యాక్ జరిపి ఇవ్వడము లేదా నిరుపయోగంగా ఉన్న అగ్రికల్చర్ గోదాముల దగ్గరికి మార్చడమైన, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఉన్న పహరి గోడను సెట్ బ్యాక్ చేసి ఇవ్వడం లేదా బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా స్థలాన్ని పండ్ల షాపుల వారికి కేటాయించి వారి జీవన ఆధారం కోల్పోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, కూరగాయల వ్యాపారనికి సంబంధించిన వీధి వ్యాపారుల అందర్ని కూడా ఒక దగ్గరికి తీసుకువచ్చి అంగడిలో ఏర్పాటు చేసినటువంటి బిల్డింగ్‌లో వారికి స్థలం కేటాయించి వీధి వ్యాపారులను రోడ్డు మీద పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ సీనియర్ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కార్యదర్శి చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి నిశాంత్ యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పివైఎల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కానుగుల రంజిత్ ఎన్నిక

*దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త*



మండలంలోని దేశాయపల్లి గ్రామానికి చెందిన కానుగుల రంజిత్ ప్రగతీశీల యువజన సంఘం(పివైఎల్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ చదువుకునే సమయంలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘంలో నర్సంపేట డివిజన్ నాయకుడిగా పనిచేశారన్నారు. దుగ్గొండి, నల్లబెల్లి మండలాల కార్యదర్శిగా పనిచేసి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. నర్సంపేట డివిజన్‌లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ జిల్లా నాయకుడిగా ఎంపికైనట్లు తెలిపారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

*దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడ్డెల్గులపల్లి గ్రామంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమాన్ని తుంగలో తొక్కి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, మండల వర్కింగ్ ప్రెసిండ్ ఒలిగె నర్సింగరావు, క్లస్టర్ ఇంచార్జిలు రాము, రాజు, మండల కార్యదర్శి రోహిత్, ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, కోశాధికారి జంగిలి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి నగేష్, నాయకులు రవి, గుండెకారి సునిల్, కొలుగూరి సుమన్, రమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలు పరచాలి

*నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త*

42 శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలు పరచాలని టీజేఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టు 4,5,6,7 తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టే 72 గంటల నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతూ పట్టణంలోని సిద్ధార్థ, బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలల విద్యార్థుల సమక్షంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మల్లేష్, డివిజన్ నాయకులు ప్రవీణ్, ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సురేష్, నాగరాజు,పాషా, కాజా, పూర్ణచందర్, విద్యార్థులు రచన, రవళి, అశ్విని, కీర్తన, వైష్ణవి, నమిత, అంజలి, లావణ్య ,శ్రావణి, ప్రణీత, శ్రీజ, సుభద్ర, శరత్, గీతాంజలి, సాయి ప్రసన్న, మణికంఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ధర్నాను జయప్రదం చేయండి

*నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగంలో జరుగుతున్న అన్యాయాలపై బహిరంగంగా పోరాటం సాగించేందుకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన ఏకశిలా పార్కులో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని యూఎస్పిసి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం ధర్నా కరపత్రాన్ని ప్రధానోపాధ్యాయురాలు అంబిక వసంత (జడ్జీహెచ్ఎస్ నల్లబెల్లి), యూఎస్పిసి నాయకులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూఎస్పిసి నాయకురాలు మర్రి అన్నాదేవి మాట్లాడారు. బదిలీలతో కూడిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, గతంలో ఇచ్చిన హామీ మేరకు 5571 పీఎస్‌హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని, రెగ్యులర్ ఎంఈవో, డీవైఈవో పోస్టుల నియామకానికి సర్వీస్ రూల్ రూపొందించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కోశాధికారి ఎస్.ఏ. రవూఫ్, మండల అధ్యక్షులు కత్తి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కందుల గోవర్ధన్, ఉపాధ్యాయులు బుచ్చన్న, సంతోష్, శ్రీధర్, శంకర్, కొమురయ్య, శోభా రాణి, వసీం సుల్తానా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు

*నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ మన జీవితాన్ని వెలిగించే గొప్ప బంధం స్నేహం. ఈ ప్రత్యేక దినంలో ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరి మధ్య అనుబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షి స్తున్నాము. స్నేహం పంచుకోదగిన విలువైన బహుమతి. ఈ స్నేహితుల దినోత్సవం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం అవగాహన అర్థం నింపాలని చక్కగా వివరించారు. పాఠశాల డైరెక్టర్ కవిత, బిక్షపతి ప్రిన్సిపల్ మాడిశెట్టి సుధాకర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



కాటారం వార్త

# శిశువు పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలి

**-అంగన్‌వాడీ సూపర్ వైజర్ శివరాణి**

**-ఎర్రగుంటపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**

*కాటారం, ఆగస్టు 2, ప్రభాతవార్త*



శిశువు పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివరాణి తెలిపారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి తల్లులకు అవగాహన కల్పించారు. తల్లులకు పుట్టిన రోజు నుండి 6నెలల పిల్లలకు కేవలం తల్లిపాలు పట్టించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వాటర్ పట్టించకూడదని వారికి వివరించారు. తల్లిపాలలోనే 85% వాటర్ ఉంటుందన్నారు. కావున పిల్లలకు ఎటువంటి ద్రవపదార్థాలు తాగించ కూడదన్నారు. అలాగే పుట్టిన వెంటనే ముర్రుపాటు పట్టించాలన్నారు. ముర్రు పాటు పట్టడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. పిల్లలని ఎప్పటికప్పుడు బరువులు తీసి వారి పోషణ స్థితి ఎలా ఉందో తెలుసుకొని టీచర్ ఇచ్చే సలహాలను సూచనలను పాటించాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యాక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివరాణితో పాటు అంగన్‌వాడీ టీచర్ ప్రేమలత, తల్లులు, పిల్లలు ఉన్నారు.

## కళాశాలలో అదనపు తరగతి గదుల కోసం మంత్రికి వినతి

**సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు**

*మల్హార్ రావు, ఆగస్టు 2, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం అదనపు తరగతి గదులు నిర్మించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కళాశాల ప్రిన్సిపల్ విజయ దేవి శనివారం వినతి పత్రం అందజేశారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి తాడిచెర్లకు విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన కళాశాల అధ్యాపక బృందం కళాశాల అభివృద్ధి కోసం సహకరించాలని మంత్రిని కోరారు. ఈ



సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు అదనపు తరగతి గదులు మంజూరు కు హామీ ఇచ్చారు. అదేవిధంగా గడచిన విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మరియు ఉత్తమ ఫలితాలకు కృషిచేసిన కళాశాల అధ్యాపకులను అభినందించారు.

## ఆకుల ఓదెలు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

*మల్హార్ రావు, ఆగస్టు 2, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో మృతి చెందిన ఆకుల ఓదెలు కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధైర్య పడవద్దు అని, పార్టీ, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం, మేనం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగుల పుస్తక దినోత్సవాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి

**-సమాజ సేవకుడు వట్టపల్లి అనిల్ రెడ్డి**

**-ఘనంగా జాతీయ రంగుల పుస్తక దినోత్సవ వేడుకలు**

**-గుత్తికోయ గూడెం చిన్నారులకు పండ్లు, బిస్కెట్‌ల అందజేత**

*మహాముత్తారం, ఆగస్టు 2, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని గుత్తికోయ గూడెంలో సమాజ సేవకుడు వట్టపల్లి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులతో కలిసి గిరిజన చిన్నారులకు అరటి, ఆపిల్ పండ్లు, బిస్కెట్‌లను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఆగష్టు 2వ తేదీన జరుపుకునే జాతీయ రంగుల పుస్తక దినోత్సవాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారులకు విజ్ఞానంతో పాటు వినోదాన్ని కల్పించే రంగుల చిత్రాలను ముద్రించి పుస్తకాన్ని 2015లో ఆవిష్కరించారని అన్నారు. మనుషులకు రంగులు వేసుకునే రోజు నుండి చిన్నారులకు రంగుల పుస్తుకాలను అందించే వరకు చేరుకున్నామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. 1880సంవత్సరంలో ప్రపంచంలో రంగుల పుస్తకం వచ్చినప్పటికీ మారుమూల ప్రాంతాలకు కూడా రంగుల పుస్తకం చేరుకోవడానికి చాలాకాలం పట్టిందన్నారు. రంగుల పుస్తకంతో విజ్ఞానం, విద్యా కాకుండా చికిత్స సహాయాలు, రాజకీయ ప్రకటనలు, పత్రిక ప్రచారాలు వివిధ ప్రయోజనాల కోసం రంగులను ఉపయోగిస్తున్నారని అన్నారు. గిరిజన విద్యార్థులు విద్యా విజ్ఞానంలో రావిందులు కావాలని ప్రతిభ చూపాలని ప్రేరేపించడం, అవగాహన కోసం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యువకులు గౌడ సంఘం నాయకుడు నిమ్మల బాలరాజు, నాయకపోడు సేవా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుండ్ల రాజు, పలు సంఘాల నాయకులు ఎనగంటి సంజయ్, దండుగుల రాంబాబు, గూడెం చిన్నారులకు విద్యను బోధించే స్వచ్ఛంధ సేవా సంస్థ ఉపాధ్యాయుడు రణధీర్, గూడెం పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహదేవపూర్, ఆగష్టు 2, ప్రభాతవార్త*

మహదేవపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని బొమ్మాపూర్, ఎలికేశ్వరం గ్రామ విద్యుత్ వినియోగదారులకు 11కేవీ లైన్ మరమ్మతుల దృష్ట్యా నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## రైతుల స్వంత ఖర్చులతో కాలువల పూడికతీత

**-అధికారులు సహాయం అందించి ఖర్చులను ఇప్పించాలి**

*మహాముత్తారం, ఆగష్టు 2, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని పోలారం చెరువు ఆయకట్టులో ఉన్న మట్టి కాలువలు కూలిపోయి సాగునీరు పారకుండా ఉండడంతో రైతులు స్వయంగా స్వంత ఖర్చులతో కాలువ పనులు చేసేందుకు పూనుకున్నారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర బుల్డోజర్ సాయంతో కాలువలు తీయనున్నట్లు తెలిపారు. 15మంది రైతులు కాలువ పూడికతీత పనుల ఖర్చును భరించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు రైతులకు సహాయ సాకరాలు అందించి కాలువ పూడికతీత ఖర్చులను అందించాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## సంపూర్ణ అభియాన్‌లో మెడల్‌లు సాధించడం గర్వకారణం

*మహాముత్తారం, ఆగష్టు 2, ప్రభాతవార్త*



సంపూర్ణ అభియాన్‌లో(నీతి అయోగ్) భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు కలెక్టర్‌కి కాపర్ మెడల్, మహాముత్తారంకు సిల్వర్ మెడల్‌లను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా శనివారం హైదరాబాద్‌లో అందుకున్నట్లు తెలిపారు. మహాముత్తారంకు సిల్వర్ మెడల్ రావడం పట్ల పలువురు అభినందించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సిల్వర్ మెడల్‌ను అందుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో మహాముత్తారం ఎంపీడిఓ శ్రీనివాసరావు, సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణీ గడ్డం అనూష, వైద్యాధికారి డాక్టర్ సందీప్, కో-ఆర్డినేటర్ ఫృథ్వీరాజ్ పాల్గొన్నారు.

# మల్లన్న హుండీ లెక్కింపు

**ఐనవోలు,ప్రభాతవార్త**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వా మి ఆలయ హుండీని శనివారం దేవాదాయ ధర్మదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకు లు అనిల్ కుమార్ ఆధ్వర్యం లో మహబూబాబాద్ శ్రీ లక్ష్మీ ్ర వెంకటేశ్వర సేవా సమితి స భ్యులు లెక్కించారు.తేదీ 06.05.20.25 నుండి 02.08.2025 వ రకు 88 రోజులకు గాను రూ.6,53,015 ల ఆదాయం రాగా వివిధ అర్జీత సేవ టికెట్ల ద్వారా రూ.34,20,073 లు సమకూర గా మొత్తం రూ.40,73,088ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.హుండీలో లభ్య మైన మిశ్రమ వెండి, బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్ర పరిచారు.కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అద్దంకి



కిరణ్ ,పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్,పమేశ్వరి,అర్చక సిబ్బంది,ఒగ్గు పూజారులు తదితరులు ఉన్నారు.

# ఎనిమిది లక్షల నిధులతో కెనాల్ జంగల్ కటింగ్ పాల్గొన్న ఎమ్మెల్యే

**రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 2**

తిరుమలయాపల్లి గ్రామంలో డి.బి.ఎం 55 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి.రాయపర్తి మండలం తిరుమలయాపల్లి గ్రామ పరిధిలో ఆపరేషన్ !! మెయింటెనెన్స్ (వీ!!లీ) నిధుల నుండి సుమారు రూ.8 లక్షల వ్యయంతో డి.బి.ఎం 55 కెనాల్‌లో జంగల్ క్లీనింగ్ మరియు పూడికతీత పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది. ఈ పనులు పూర్తయిన తరువాత తిరుమలయ్యాపల్లి గ్రామ పరిధిలోని సుమారు 500 ఎకరాల సాగు భూములకు నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుతుంది. ఈ కెనాల్‌లో సంవత్సరాలుగా పేరుకుపోయిన గడ్డిని, పూడికను పూర్తిగా తొలగించి, నీటి ప్రవాహం మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. రాయపర్తి మండలం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గతంలో



ఇలాంటి అభివృద్ధి చేయలేదు మాటల ప్రభుత్వం వాళ్లది చేతల ప్రభుత్వం నాది అని ఎమ్మెల్యే శేషం రెడ్డి తెలియజేశారు.ఇందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఉన్న కెనాళ్లలో కూడా శుద్ధి పనులు దశలవారీగా చేపడతామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సాగునీటి లభ్యత పెంచేందుకు తాను ప్రతి స్థాయిలో ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, బ్లాక్ మరియు మండలం అధ్యక్షులు, గ్రామ పెద్దలు, రైతులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్టీసీ వరంగల్ 2 డిపో బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా టి. శ్రీనివాస్ కార్యదర్శిగా వై. రంజిత్ యాదవ్



**ఆగస్టు 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఆర్టీసీ వరంగల్ టు డిపో బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీని వేయడం జరిగింది. రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా టి. శ్రీనివాస్, కార్యదర్శిగా వై. రంజిత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కార్యదర్శి మాదార సాంబయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జోనల్ కార్యదర్శి చొల్లేటి కిరణ్, రీజినల్ ముఖ్య సలహాదారు ఎమ్మెస్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు శీను లు హాజరై బీసీ సంఘం బలోపేతానికి కృషి చేయాలని, ఆర్టీసీలో సంఘాలకు అతీతంగా బీసీ సంఘం బలోపేతం అవుతుందని అన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఎండి, ఈడి, ఆర్ఎం, డిఎం లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా టి. శ్రీనివాస్, వై. రంజిత్ యాదవ్, ముఖ్య సలహాదారులుగా బి. శ్రీనివాస్. డి. రమేష్, బి. రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏ. విరాట్ , వి. బిక్షపతి. వి. సురేష్, జి. విజయ, జి. వరలక్ష్మి ్ర, వైస్ ప్రెసిడెంట్గా ఎం. కోటయ్య, ఎం. ఆర్ చంటి, పి. ప్రసాద్, బి, వసంత, సహాయ కార్యదర్శులుగా బి. మోహన్, కే. వనజ, జె. స్వప్న, డి. ప్రవీణ్, జాయింట్ సెక్రటరీగా బి. మల్లేష్, జి. సంతోష్, ఆర్. రమా, కె.వి. గోపాల్, పీ, వీణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సి.హెచ్. రాజ్ కుమార్, ఎం. రవీందర్, శోభారాణి, జీవి గోపాల్, గ్యారేజ్ సెక్రటరీగా ఆర్. ఎన్. రావు, గ్యారేజ్ సహాయ కార్యదర్శిగా సి.హెచ్. దామోదర్, ప్రచార కార్యదర్శిగా కే శ్రీధర్, జి సంతోష్, ట్రెజరర్ గా వై. నాగరాజు ను ఎన్నుకున్నట్లు రీజినల్ కార్యదర్శి సాంబయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య మాట్లాడుతూ 2021, 2025 పే స్కేలు వెంటనే అమలు చేయాలని మేనేజ్మెంట్ కి, ప్రభుత్వానికి తెలియజేస్తూ డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ మాస్టర్ ట్రేనర్ గా కొడిమాల శ్రీనివాసరావు

**ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 2**

:తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు హైదరాబాద్ వారు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియంఎంటర్ప్రైస్,హైదరాబాదులో నిర్వహించిన రెండు రోజుల రాష్ట్ర ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ఫర్ మాస్టర్ ట్రైనర్ వర్క్ షాప్ లో స్థానిక ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ పక్షాన పాల్గొని, స్టేట్ రిసోర్స్ పర్సన్ గా స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సీనియర్స్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్ నుండి ప్రశాపత్రము తీసుకున్నారు. ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ముఖ్యంగా వరంగల్ జిల్లాలో విద్యార్థులకు పర్యావరణ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించి విద్యార్థులను పర్యావరణ మిత్రులుగా



# పింగిళి కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం

**ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 2**

:స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పి జి కళాశాల (స్వయం ప్రతిపత్తి ) లో శనివారం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1,2 మరియు 3 ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించామని, కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి మాట్లాడుతూ, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని కళాశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా, నీరు నిలిచి ఉండకుండా శుభ్రంగా ఉంచాలని అన్నారు. అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల పరిసరాలలో ఉన్న కలుపు మొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి సుహాసిని, ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డా.సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. యం. అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.




# కే జి బి వి మరియు మోడల్ స్కూళ్లలో స్పాట్ అడ్మిషన్స్

**ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 2**

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హనుమకొండ జిల్లాలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలల మరియు కళాశాలలో వివిధ తరగతుల ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ముల్కనూర్ కేజీబీవీలో 22, ధర్మసాగర్ సీఈసీ లో 15, ఎల్కతుర్తిలో 48, హసన్పర్తి సీఈసీ లో 14, శాయంపేట బైపీసీలో, 20 మరియు వేలేరు కేజీబీవీ లో 33 సీట్లను నింపడం జరుగుతుంది. అలాగే మోడల్ స్కూల్ ముల్కనూర్ లో పాఠశాలలో 158, కళాశాలలో 49, ఎల్కతుర్తి మోడల్ స్కూల్లో 234, కళాశాలలో 47 మరియు కమలాపూర్ మోడల్ స్కూల్లో 311 మరియు కళాశాలలో 18 సీట్లను నింపడానికి అవకాశం కల్పించడం జరుగుతుంది. ఆసక్తిగల విద్యార్థులందరూ మీ పూర్వ మార్కుల జాబితా, ఆధార్ కార్డు మరియు టిసి తో సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాళ్లను కలవగలరని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి వాసంతి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు బిఆర్ఎస్ సన్నాహక సమావేశం

**ఐనవోలు,ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నేడు జరగనున్న బిఆర్ఎస్ స న్నాహక సమావేశానికి కార్యక ర్తలు,నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయ వంతం చేయాలని ఐనవోలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షులు తంపుల మోహన్,మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్క లపల్లి చందర్ రావు పిలుపు నిచ్చారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రా నికి సమీపంలో శ్రీమల్లికార్జున గార్డెన్ లో మాజీ మంత్రి,ర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న ఈ సమావే శానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కలపల్లి చందర్ రావు,మండల ఇన్చార్జి గోపాల్ రావు,మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ పోలపల్లి రామ్మూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల కుమార్,కాద్యర్శి అశోక్ తదితరులు ఉన్నారు.

# శ్రీ మహాత్మా హై స్కూల్ లో ఘనంగా బోనాల సంబురాలు

**రాయపర్తి ప్రభాత వార్త ఆగస్టు 2**

శ్రీ మహాత్మా హై స్కూల్ లో ముందస్తు బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు పోతురాజు వేషాలు శివశసత్తులు మైసమ్మ మారెమ్మ వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి విద్యార్థులు ఆటపాటలతో మారెమ్మ వరకు బోనాలు ఎత్తుకొని పోయి దేవత దర్శనం చేసుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు డాన్సులతో హోరెత్తించారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సరికొండ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలు పట్లఅవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూనామాని తెలంగాణ పండగలు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు పాఠశాల డైరెక్టర్ కంట రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని పండుగల సమయంలో ఏవిధంగా ఉంటారో ఎలా చేయాలో వివరించారు విద్యార్థులులను అభినందించారు ఈ కారక్రమాలో పాఠశాల ఇంచార్జ్ కిరణ్ ఉపాధ్యాయులు దయాకర్ పండరినాద్ రవీందర్ మహేందర్ కపిల్ స్మిజ అనితా అరుణ సుమలత సంజన షైన్నిక గౌతమి షమ్మీ రజత మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయిని ని కలిసిన భద్రకాళి నూతన ఈవో

**ఆగస్టు 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన రామల సునీత శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని వారి ఇంట్లో మర్యాదగా పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదములు అందజేశారు.




## ఆగస్టు 6న మండల బంద్ కోరుతూ మానవహారం

వెంకటాపురం టౌన్, ప్రభాత వార్త:



వెంకటాపురం మండలంలోని రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీన జరిగే బంద్ ను మండల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ కోరారు నిరసన కార్యక్రమంలో భాగంగా మొర్రవానిగూడెం, ఆలుబాక, సూరవీడు గ్రామాలలో జరిగిన నిరసన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఇసుక లారీల వల్ల అధ్వానంగా తయారైన రోడ్లను వెంటనే నిధులను కేటాయించి కొత్త రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రీయ రహదారి అయిన వెంకటాపురం చర్ల మధ్యనున్న రాళ్లవాగు బ్రిడ్జి మరో పిల్లర్ కూడా కూలడానికి సిద్ధంగా ఉందని అన్నారు ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పార్టీ ఆందోళన ఉద్యమాలు కొనసాగిస్తుందని దీనికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గ్యానం వాసు, వంకా రాములు, కుమ్మరి శీను మండల కమిటీ నాయకులు పండా శీను, కారం వెంకట నరసయ్య, పరిషిగ రాంబాబు, ఇరుప శీను, కొరసా వీర వేణి, సోలం రంగయ్య, గంగిన పోయిన కిష్ట, తోట నాగేశ్వరరావు, పరిషిక కృష్ణ గొంది రమణయ్య పాల్గొన్నారు


## ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

ఓపెన్ స్కూల్ విద్యను చదవడం, రాయడం వచ్చిన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ 202526 విద్యా సంవత్సరం ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ ప్రవేశాలకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు, ఒకే సంవత్సరంలో ఐదు సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోవచ్చని, ఈ నెల 11 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకై దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. చదువులను మధ్యలో నిలిపివేసిన పదో తరగతి మరియు పదో తరగతి పాసై, ఇంటర్ చదవని వారికి ఓపెన్ స్కూల్ విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ రోజుల్లో విద్య అనేది చాలా ముఖ్యమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అడ్మిషన్ల కొరకు వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని అన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా పోలీసుల ముమ్మర తనిఖీలు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్ట్ 2:



మావోయిస్టు వారోత్సల సందర్భంగా( జూలై 28 నుంచి ఆగస్టు 3) ఏలాంటి సంఘటనలు జరగకుండా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ , ఏ ఎస్ పి శివ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు పోలీసులు శనివారం ముమ్మురంగావాహన ల తనిఖీలు చేపట్టారు .ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా క్షుణ్ణంగా వాహనాలనుతనిఖీలు నిర్వహించారు. అనుమానితులను ప్రశ్నిస్తూ పూర్తి వివరాలు , వాహనాల ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ ,లను పరిశీలిస్తు, మావోయిస్టులకు సంబంధించి సమాచారం తెలిసినట్లయితే పోలీసులకు తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలోఎస్ఐ రాజ్ కుమార్ ,పిఎస్ఐ నరేష్, రచిత్ర మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాగ్స్,పెన్నులు నోట్ పుస్తకాలు పంపిణీ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లా వాజేడు మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో, వాజేడు మండలంలోని మొరుమూరు,బిజినేపల్లి, దూలాపురం, ఇప్పగూడెం, గుమ్మడి దొడ్డి, చికుబెల్లి, చేరుకూరు,సారంగపురం, కడేకల్, కృష్ణాపురం, టెకులగూడెం , చంద్రుపట్ల, పెద్ద గొల్లగూడెం, పేరూరు కొత్తూరు,చిన్న గొల్లగూడెం,ధర్మవరం, అయ్యవారిపేట గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 500 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు,నోట్ పుస్తకాలు , పలకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ వెంకటేశ్వర్లు




మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటి స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినంద నీయమనీ, సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు ముద్రం.రాజేష్, కంతి.ముత్తయ్య, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ని ఆశ్రయించిన ఇందిరమ్మ ఇల్లు బాధితురాలు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోదాపురం గ్రామానికి చెందిన పొడెం స్నేహ ఇందిరమ్మ ఇల్లు లిస్టు వన్ లో ఎంపికైన తనకు ఇల్లు ఇవ్వలేదని శనివారం కలెక్టర్ ని ఆశ్రయించింది. వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపురం మండలం బోదాపురం గ్రామానికి చెందిన పొడెం స్నేహ,భర్త పేరు శివ వర్మ. వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. వీరు ఒక మాములు రేకులు చుట్టూ బరకాలు కట్టుకొని ఒక చిన్న ఇంట్లో నివసిస్తున్నారు. పొడెం స్నేహ గతంలో గ్రామ పంచాయితీ యందు ఇందిరమ్మ ఇల్లు కొరకు గ్రామ సభలో ధరఖాస్తు చేసుకున్నారు. అన్ని విధాలుగా అర్హురాలైన పొడెం స్నేహ ఇందిరమ్మ ఇల్లు లిస్ట్ వన్ లో పేరు వచ్చింది. కానీ అధికారులు తనకు వచ్చిన ఇల్లును తారుమారు చేసి ఫైనల్ లిస్ట్ గా ఎంపిక



చేసిన ముందు విడతలో కొన్ని పేర్లు ఎంపిక చేయగా పొడెం స్నేహ పేరు రాలేదు. అయితే ప్రభుత్వం విడతల వారీగా ఇల్లు ఇస్తున్నారు కాబట్టి తర్వాత రెండో విడుతలో తనకు ఇల్లు వస్తుందేమో అని అనుకున్నారు. కానీ ఆమెకు తేదీ జూన్ 30 /2025 న ఆమె మొబైల్ నెంబర్ కి టి ఎస్ హౌస్ ఇందిరమ్మ పోర్టల్ నుండి మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ ద్వారా తనకు లిస్ట్ వన్ మొదటి విడుతలోనే తనకు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరి అయ్యిందని తెలుసుకొని తర్వాత రోజు గ్రామ పంచాయితీ కార్యాలయం కి వెళ్లి పంచాయతీ సెక్రటరీ ని ప్రశ్నించగా ఆమె మేము నిర్ధారించిన పేర్లు కాకుండా మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ ఎంఎల్ఏ లు మాత్రమే పేర్లు నిర్ధారించి మాకు లిస్ట్ ఇస్తున్నారని ఆమె చెప్పడం జరిగింది. అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో అసలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎం జరుగుతుంది అని ఆమె పలుమార్లు వివారణ చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అసలు నిజమైన అర్హులను కాకుండా వారి అనుకూలమైనా వారి పేర్లు ఎంపిక చేస్తున్నారని అంతేకాకుండా గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయిన వారి పేర్లు కూడా ఎంపిక చేసారని,కొన్ని లిస్ట్ రెండు లిస్ట్ మూడు లోని పేర్లు కూడా ఇందిరమ్మ ఇళ్లకి అర్హులుగా ఎంపిక చేసారని అసలు లిస్ట్ వన్ లోని పేర్లు గల వారికీ ఇల్లు ఇవ్వకుండా అనర్హులుకు ఇల్లు మంజూరు చేస్తున్నారని ఆమె శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది.

# రహదారి బదులుగా రాళ్ల బజార్

**మొరంస్థానంలో గుండ్ల వాగు ఇసుక**

**పసర గ్రామపంచాయతీ నిర్లక్ష్యం**

**IIవ వార్డు ప్రజలకు నరకయాతన**

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర గ్రామపంచాయతీ 163 వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న సమ్మక్క-సారక్క వాటర్ ప్లాంట్ పక్కన ఉన్న బజార్, పసర హై స్కూల్, అభ్యుదయ కాలనీ, వీధులలో ఈ మధ్యకాలంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో అభివృద్ధి పనుల పేరుతో,పంచాయతీ అధికారులు బజార్ వీధులను మరమ్మతులు చేయాలని నిర్ణయించినా, పనుల నాణ్యతపై నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మొరం వేయాల్సిన రహదారిపై అధికారులు, గుండ్లవాగు నుంచి తెచ్చిన పెద్ద పెద్ద రాళ్లతో కలిసిన ఇసుకను పోసేశారు. చిన్నచిన్న గుండ్రని రాళ్లు కాకుండా, ఈ సారి వాడినవి గుడ్డు పరిమాణంలో ఉన్న పెద్ద రాళ్లు. ఫలితంగా, పాదచారులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులు, బాటసారులు, ఈ మార్గం నుంచి రైతులు పొలాల్లోకి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. వీధి నుంచి నడవడం, వెళ్లడం కష్టమైపోతోంది.వర్షం పడితే మరింత ముప్పుఇప్పటికే ఇసుకలోని రాళ్లు కదిలి, వాహనాలు జారి పడే పరిస్థితి ఏర్పడింది. వర్షం పడితే రాళ్లు మరింత జారిపడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. "పిల్లలు పాఠశాలకు వెళ్లే సమయంలో తడబడి పడిపోతున్నారు. వృద్ధులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది అభివృద్ధి పని కాదు, ప్రజల ప్రాణాలతో ఆట" అని ప్రజలు చర్చించుకుంటున్నారు.చేతులు దులుపుకున్న అధికారులుస్థానికుల ఆరోపణ ప్రకారం, పనులు పూర్తి చేసి ఫొటోలు తీసి పైఅధికారులకు పంపించారేమో తప్ప, పనుల నాణ్యతను మాత్రం ఎవరూ పట్టించుకోలేదు. "మొరం వేయాల్సిన పనిని చవకబారు రాళ్లతో నింపేసి వెళ్లిపోయారు. బజారు పరిస్థితి మరింత దారుణంగా మారింది" గల్లీలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా, పంచాయతీ అధికారులను తక్షణమే స్పందించి రాళ్లతో నిండి ఉన్న ఇసుకను తొలగించి, నాణ్యమైన మొరం వేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# రోడ్డు నిర్మాణం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

ప్రభాత వార్త వాజేడు

ధర్మవరం,కోరకల్ నుండి భువనపల్లి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు.రోడ్డు పై ఏర్పడిన గుంతలను పుడ్చాలి.తూములు ఏర్పాటు చేసి మురుగు నీరు వెళ్లేందుకు కాలువలు తీయాలని చింతూరు, ధర్మవరం, అయ్యవారిపేట గ్రామ పంచాయతీ లల్లో బ్లీచింగ్ చల్లించాలని డిమాండ్ లతో ఆందోళన చేశారు.గ్రామాలలో అంతర్గత రోడ్డు లలో నీళ్ల నిలువలేకుంట కాలువలు తీసి తూములు ఏర్పాటు చేయాలని పేరూరు వరకు ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం సమయాలలో ఆ్ష బస్సులు నడపాలని రోడ్డు నిర్మాణానికి నిదులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని, రోడ్డు పై ఏర్పడిన గుంతలు పుడ్చాలని సిపిఎం ధర్మవరం, కోరికల్లు, శాఖల ఆధ్వర్యంలో రోడ్డు పై ఆందోళన చేసి నిరసన తెలిపారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ ధర్మవరం నుండి చింతూరు వెళ్లే మార్గం లో 7 గ్రామాల ప్రజలకు మార్గమని వ్యవసాయ పనులకు వెళ్లాలన్న ఈ మార్గం వెంటే రైతులు వెళ్లాలని అలాంటి రోడ్డు మోకాళ్ళ లోతు గుంటలు పడి నడవటానికి కూడా విలులేకుంట ఉందని,



కనీసం గుంతలు పుడ్చలేని దుస్థితి లో ప్రభుత్వం ఉందని, రోడ్డు మొదలు లో మురుగు నీరు వెళ్లేందుకు తూము ఏర్పాటు చేయగా మట్టి చెత్త చెదారం తో నిండి పోయి మురుగు నీరు రోడ్డు పై నుండి వెళ్లి రోడ్డు కొట్టుకు పోయి గోయి పడిందని దాన్ని కూడా పట్టించుకునే పరిస్థితి లో ప్రభుత్వం లేదని 3 గ్రామపంచాయతీ పరిధి లో చెత్త ట్రాక్టర్ నడపాక పోవటం తో రోడ్డు ల పై చెత్త పేరుకు పోయి దుర్వసన వస్తుందని నెలల పైన తిప్పక పోవటం అంటే ప్రజల ఆరోగ్యం పై ఏమాత్రం శ్రద్ద ఉందో అర్ధం అవుతుందని వారు మాట్లాడుతూ అన్నారు..మండల కేంద్రం నుండి బస్సు నడవ క పోవటం తో విద్యార్థులు ప్రజలు, రోగులు అనేక ఇబ్బందులు పడుతూ ఆటోలు నమ్ముకొని ప్రయాణం చేయాల్సి న దుస్థితి ఉందని, చేరుకూరు నుండి పేరూరు వరకు ఫారెస్ట్ అనుమతుల పేరుతో రోడ్డు నిర్మాణం నిలిపి వేయటం తో ప్రజలు గుంతల రోడ్డు లో ప్రయాణం నానయాతనం పడుతున్నారని కాస్తో కూస్తో ఉన్నారోడ్డు ఇసుక లారీలతో గుంతలమయం అయిందని వాటిని పట్టించుకొనే నాధుడే కారువయ్యారని వారు మాట్లాడుతూ అన్నారు ఈ నెల 5 వరకు 3గ్రామపంచాయతీ లలో సర్వే చేసి వచ్చిన సమస్యేలపై 6 నుండి 11 వరకు గ్రామపంచాయతి ల ముందు ఆందోళనకు పిలుపు నివ్వటం జరిగిందని ఈ కార్యక్రమం లో సభ్యులు సానుభూతిపరులు ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలని వారు మాట్లాడుతూ పిలువు నిచ్చారు..ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు గార సదక్రిన్, బలుసుపాటి నరేష్, గౌరారపు చంద్రశేఖర్, టింగ పగిడయ్య, బోట ముకుందరావు, విజయ్ లాలయ్య సమ్మయ్య వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు

# ఊరట్టం కాజువె సమీపంలో అభివృద్దిపనులు

**జంపన్నవాగు పై**

**స్నానఘట్టాలు,కరకట్ట నిర్మాణం,**

**రైతులపొలాలను**

**మునుగకుండా ఈ పనులు**

**అధికారుల ప్రతిపాదనలకు**

**నిధులు ఇచ్చిన ప్రభుత్వం,**

**సీతక్క కృషితోనె ఈ పనులు,**

**రైతులు హర్షం**

మేడారం ,ప్రభాతవార్త ఆగస్టు 02





మేడారం సమీపంలో ప్రవహిస్తున్న జంపన్నవాగు ప్రవాహంతో నష్టంవాటిల్లు తుందని ఊరట్టం రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో ప్రభుత్వం దృష్టికి సీతక్కతీసుకెల్లారు. నీటిపారుదల అధికారులతో సర్వేచేయించారు. నిజమె అని వెల్లడైంది, ఎం ఐ అధికారులతో కొలతలు వేయించి, ప్రతిపాదనలు పంపారు. అధిచారులంతా సీతక్కదృష్టికి తెచ్చారు. వాటిని ప్రభుత్వం దృష్టికితేగ పరశీలించి పనులు చేపట్టెందుకు నిధులను మంజూరిచేశారని అధికారులు తెలిపారు. మొదటగా కాజువేసమీపంలో 3,50,మీటర్ల స్నానఘట్టాల నిర్మాణం చేస్తారు. ఎందుకంటె కరీంనగర్, పేరూరు, తుపాకులగూడెం, కోత్తూరు, ఐలాపురం మీదుగా భక్తులు ఎడ్లబండ్లలో అడవిదారుల ద్వార ఊరట్టం చేరు కుంటున్నారు. జంపన్నవాగులో మునిగి స్నానాలు చేస్తున్నారు. స్నానఘట్టాలు లేకపోగా, ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో స్నానఘట్టాలు నిర్మించితె లక్షలాదిమంది భక్తులకు ఎంతో దోహద పడతాయి. స్నానఘట్టాలు నిర్మించనున్నారు...పంటలు మునుగకుండా కరక ట్ట నిర్మాణం,,,!!!!!!!!!!!వాగు వరద ప్రవాహం పంటలపై పడకుండా కరకట్టనిర్మిస్తున్నారు, ఎం ఐ శాఖ ద్వారపనులు చేపడుతున్నట్లు రైతులు తెలిపారు, స్నానఘట్టాలు,,కరకట్ట పనులకు గాను ప్రభుత్వం నిధులను మంజూరిచేసిందని అన్నారు. ఈపనులతో రైతుల పంటలు మునగవు, అటు భక్తులు స్నానాలు చేసెందుకు వీలుగా కలుగుతుంది. కరకట్టనీర్మిస్తె, వందలాది ఎకరాలలో భూములు నష్టపోకుండా కోతకు గురవకుండా కాపాడటం జరుగుతుంది. రైతులకు మేలు జరుగుతుంది,..ఊరట్టం రైతులు హర్షం,,!!!!!!!!!!!ఊరట్టం గ్రామస్తులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. కాజువె సమీపంలో స్నానఘట్టాలు,, కరకట్ట నిర్మాణం చేయడం ఎంతొమేలుజరుగు తుందని రైతులు అంటున్నారు. పంటల సాగుపైనే ఊరట్టం రైతాంగం ఆదారపడి ఉన్నట్లు తెలిపారు .ఎన్నో ఏండ్లుగా ఎన్నో ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నామన్నారు. ఏ ప్రభుత్వం కూడ మామొరను ఆలకించలేదన్నారు. ఈవిషయాన్ని తామంతా సీతక్క దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో నిధులును విడుదలచేసెందుకు ప్రభుత్వం దృస్టికి తీసుకెళ్లగా,నిధులను మంజూరిచేసిందని, తెలిపారు. అధికారులు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు, ఊరట్టం రైతుల కళనెరవేరిందని తెలిపారు. ..వరద ప్రవాహం తొ భూము లు కోతకు గురయెది!!!!!!!!!!జంపన్నవాగు ప్రవాహంతో మాభూములు కోతకు గురయెదని ఊరట్టం రైతులు తెలిపారు. 70 ఎకరాల దాక వాగు కోతకు నష్టపోయమని తెలిపారు, ఊరట్టం రైతులు సీతక్క కు రుణపడి ఉంటామని అన్నారు. జంపన్నవాగు వలన ఇటు పంట నష్టం అటు భూములు నష్టపోతిమన్నారు. సీతక్క కృషిపలించిందని తెలిపారు. ఎక్కువగా నష్టపోయి వ్యవసాభివృద్ది కుంటుపడిందని తెలిపారు.

## ఏటూర్‌నాగారం వార్త

# హోమ్ బెస్ట్ ఎడ్యుకేషన్ కిట్ పంపిణీ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 2:



ఏటూరునాగారం మండలం లోని రాంపూర్ గ్రామానికి చెందిన తోలెం జీవన్ కుమార్ దివ్యాంగుడునకుహోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఇంటి వద్దనే విద్యను )అభ్యసించేలా రాష్ట్ర ప్రభుత్వం అందించబడిన ప్రత్యేక కిట్ ను జిల్లా విద్యాశాఖ ఇంక్లూజివ్ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ గొల్లపల్లి సాంబయ్య ,మండల విద్యా శాఖ అధికారి కొయ్యడ మల్లయ్య, జిల్లా కోఆర్డినేటర్ అర్షం రాజు లు శనివారం జీవన్ కుమార్ఇంటికి వెళ్లి ప్రత్యేక కిట్ ను,అందజేశారు. ఈ సందర్భంగా ఐఇఆర్పీలు స్వరూప, రమేష్ లు ఈ కిట్ ను ఉపయోగించే విధానంను విద్యార్థికి సూచించారు .ఈ కిట్టు ద్వారా ఆ విద్యార్థి ఇంటి వద్దనే ఉంటూ విద్యను అభ్యసించడానికి వీలుగా ప్రత్యేకమైన పరికరాలు అందుబాటులో ఉంటాయనీ,వీటి ద్వారా ఐఏఆర్పిలు మరియు విద్యార్థి యొక్క తల్లిదండ్రులే స్వయంగా విద్యను అభ్యసించేలా చేయడానికి ఈ పరికరాలు ఉపయోగపడ తాయని తెలిపినారు .

# గుంతలుతొ అద్వాన్నంగ మారిన ఆశ్రమస్కూల్ రోడ్డు,,,!!

**రోడ్లుపాడైతె అదికారులకు పట్టింపేది?,**

**ప్రజలు, పాఠశాల విద్యార్థుల కు ఇబ్బందులె,**

**జాతర వస్తెనె రోడ్డను పట్టించు కునేదా?**

,మేడారం ప్రభాతవార్త ఆగస్టు 02

మేడారంలోని ఇంగ్లీష్ మీడియం ఆశ్రమస్కూలుకు ముందట గల రోడ్డంతా గుంతలు పడి అద్వాన్నంగా మారింది. రోడ్డుపై తారంతా కోట్టుకు పోయింది ఇసుకలారీలు నడవటం మూలంగా రోడ్డుపై అక్కడక్కడ ఈ విధంగా గుంతలు పడి మారిందని గ్రామస్తులు, వ్యవసాయకూలీలు ఆరోపిస్తున్నారు. నడవటానికి ఇబ్బంది కరంగా మారిందని స్తానికులు అంటున్నారు. రోడ్డు పాడైతె అధికారులు పట్టింపె లేకుండా పోయిందనె విమర్శలు వస్తున్నాయి. ప్రతీరోజు వ్యవసాయ కూలీలు ఈ రోడ్డునుంచె వెల్లుతుంటారు. పాఠశాల విద్యార్థులు, వాల్లతల్లిదండ్రులు వస్తె ఇటునుంచె వస్తున్నారు. రోడ్డును పట్టించుకున్న పాపానపోలేదని అంటున్నారు. జాతర వస్తెనె అధికారులకు రోడ్లు గుర్తుకు వస్తాయని అంటున్నారు. ఆశ్రమ స్కూల్ ఎదుట రోడ్డు గుంతలు పడి ఉంటె ఎవరైన ఉన్నతాదికారులు పాఠశాలను సందర్శిస్తె పరిస్థితి ఎంతదారునంగా ఉంటుందో తెలుస్థుందని అంటున్నారు. ఏదో మారుమూల గ్రామం అయితె బాగుండేది. ఏ అదికారులు కూడ అటువైపుగా ఎవరువెల్లరు. ఇటువంటి రోడ్డ అధికారుల దృష్టిలొ పడదని, ఐటి డి ఏ అద్వర్యంలొ నడుస్తున్న గిరిజన ఆశ్రమ హైస్కూల్ ముందటనే తారురోడ్డు ఈ విదంగా ఉన్నదంటె చూసెవాళ్లె ముక్కున వేలేసుకుంటున్నారు. అదికారుల తీరు ఏవిధంగా ఉందొ తెలుస్తుందంటున్నారు.



# ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలి

**-నిల్వ చేసిన ఇసుక డంప్‌లను సీజ్ చేయాలి**

**-తహశీల్దార్‌కు వినతినందించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ జోడు శ్రీనివాస్**



కాటారం, ఆగష్టు 2, ప్రభాతవార్త

కాటారం మండలంలో విచ్చలవిడిగా నడుస్తున్న ఇసుక అక్రమ రవాణను నియంత్రించి, అక్రమ రవాణా, డంపింగ్‌లు చేస్తున్న వారితో పాటు వారి వాహనాలను సీజ్ చేయాలని కోరుతూ కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజుకు శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పేరిట అవసరాల రీత్యా అనుమతులు తీసుకొని యేదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా అధికార పార్టీ నాయకులు, అధికారుల సమక్షంలో జరుగుతుందని ఆరోపించారు. కాటారం మండలంలో 24గ్రామ పంచాయతీలు ఉండగా ఒక ధన్వాడ గ్రామానికి తప్ప ఏ ఒక్క గ్రామ పంచాయతీకి కూడా ఇందిరమ్మ ఇండ్లు అనేది మంజూరు కాలేదన్నారు. అయినప్పటికీని ఇందిరమ్మ ఇండ్ల పేరిట ప్రజలను మోసం చేస్తూ అక్రమ ఇసుక రవాణాకు అధికార పార్టీ నాయకుల అండదండలతో పాటు అధికారుల కనుసన్నాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. శుక్రవారం కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో అక్రమ ఇసుక డంపు దగ్గర లారీ లోడింగ్ చేస్తుండగా పోలీసులు పట్టుకోవడం జరిగిందన్నారు. ఇది ముమ్మాటికీ బిఆర్ఎస్ విజయంగా పరిగణిస్తున్నామన్నారు. గత 18నెలల నుండి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుందని పలు వేదికలుగా తెలియజేయడం జరిగిందన్నారు. అయినా కానీ అధికారులు ఇప్పటి వరకు స్పందించ లేదని, కానీ అధికార పార్టీకి చెడ్డపేరు వస్తుందని నష్ట నివారణ చర్యలో భాగంగా తూతుమంత్రంగా ఒకటి, రెండు వాహనాలను పట్టుకొని గమ్మున ఉంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరిచి అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను సీజ్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా కాటారం మండలకేంద్రంగా గృహ అవసరాల కొరకు ఒక ఇసుక పాలసీని తీసుకు వచ్చి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, మండల నాయకులు మానెం రాజబాబు తదితరులు ఉన్నారు.

# ౯౦రోజుల మీడియేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



90రోజుల మీడియేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సెప్టెంబర్ నెలలో జరిగే లోక్అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలంటే జైల్లో ఉన్న ఖైదీలను కోర్టులో సకాలంలో హాజరుపరుచాలన్నారు. పెండింగ్ వారెంట్లను త్వరగా క్లియర్‌చేసి సాక్షులను సరైన సమయంలో హాజరుపరుచాలన్నారు. విచారణ అధికారులు తమ విచారణలను త్వరగా ముగించి కోర్టుకు సహకరించాలన్నారు. సెప్టెంబర్ 13న జరిగే లోక్అదాలత్‌లో పెద్దమొత్తంలో కేసులు పరిష్కారం కావాలని సుప్రింకోర్టు ఆదేశించిందని, ఈ మేరకు 90రోజుల మీడియేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమయంలో కోర్టులో గాని, పోలీస్ స్టేషన్‌లో గాని మీడియేటర్స్ ద్వారా పరిష్కరించుకోవాలని పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ మీడియేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# ముగిసిన ఎన్‌సీసీ విద్యార్థుల శిబిరం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో కంబ్యాండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు ఆరు, పదిరోజుల క్యాంపు 24జూలై నుండి రెండు ఆగస్టు వరకు 759మంది ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పాల్గొన్నట్లు కల్నల్ ఎస్ఎస్ రామదురై తెలిపారు. రిపబ్లిక్ డే 2026 ఢిల్లీలో పాల్గొనే ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపిక, ప్రైమరీ స్థాయిలో పూర్తయిందని ఇందులో ప్రతిభ ఆధారంగా ఎంపిక జరిగినట్లు క్యాంపులో మ్యాప్ రీడింగ్, ఆర్మీ హిస్టరీ, పర్సనాలిటీ డెవలప్మెంట్, లీడర్షిప్ క్వాలిటీస్, క్రీడా నైపుణ్యం, ఫైరింగ్ వంటి అంశాలపై ఎక్స్పర్ట్‌చే శిక్షణ ఖమ్మం, వరంగల్ వివిధ బెటాలియన్ల అధికారులు బెస్ట్ కాడేట్స్, డ్రిల్లు, సంస్కృతిక విభాగాలలో నిష్ణార్థులను ఎంపిక చేసినట్లు ఈ క్యాంపు క్యాడేట్స్ జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకోవడానికి ఎంతో దోహదపడుతుందని క్రమశిక్షణతో, పట్టుదలతో, వ్యక్తిత్వ వికాసంతో, మంచి నాయకత్వ లక్షణాలు కలిగి పటిష్టమైన ఆరోగ్యంగా ఉన్న, శరీర దారుఢ్యం అంకిత భావంతో ఉన్న పట్టుదలకు లక్ష చేదనలో సక్సెస్ కాడేట్స్ను గుర్తించి ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నట్లు రామదురై తెలిపారు. ఈ క్యాంపు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాకపోతే విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి రిజిస్టర్ ప్రొఫెసర్ రామచందర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.మనోహర్, స్పోర్ట్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకయ్య సార్, డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ వాగ్దేవి రెడ్డి,హాస్టల్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్ కుమార్ క్యాంపు విజయవంతంగా సహకరించిన, అసిస్టెంట్ రిజిస్టర్ డాక్టర్ పృథ్వి వల్లాల యూనివర్సిటీ అధికారులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఆడమ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ పి సతీష్, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, సుబేదారి మేజర్ జై రామ్ సింగ్, రవీందర్, సౌరస్య, అజీత్ కదం, బెటాలియన్ హవల్దార్ మేయర్ సందీప్, క్వాటర్ మాస్టర్ సుతారి, సందీప్ పవార్, లెఫ్టినెంట్ గణేష్, రాధాకృష్ణ, రాజమాణిక్యం, జీవన్, భవాని,సంధ్య, కళ్యాణి, సూపర్నెంట్ అరుణ, కుమారస్వామి, దత్తు, సతీష్, మహేష్, నిక్లేష్, సంతోష్ మరియు ఉమ్మడి వరంగల్ ఉమ్మడి, ఖమ్మం జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కేసుల విచారణలో పోలీసు జాగిలాలు కీలకం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-జాగిలాల నూతన గదులను ప్రారంభించిన ఎస్పీ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పోలీసు శాఖలో వివిధ కేసుల విచారణలో పోలీసు జాగిలాల సేవలు కీలకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు జాగిలాల కోసం నూతన గదులను ఎస్పీ, పోలీసు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జాగిలాలు ఎస్పీకి గౌరవం అందజేశాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో పోలీసు జాగిలాల సౌకర్యార్థం నూతనంగా నాలుగు గదులను ప్రారంభించినట్లు తెలిపారు. పేలుడు పదార్థాలు కనుక్కోవడం, హత్య కేసులను చేధించడం, మాదక ద్రవ్యాలను, దొంగలను పసిగట్టడం వివిధ కేసుల విచారణలో పోలీసు జాగిలాల సేవలు వినియోగిస్తామన్నారు. జాగిలాలకు ప్రతిరోజు వ్యాయామం చేయించడంతో పాటు, మెనూ ప్రకారం ఆహారం అందిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్, డిఎస్పిలు సంపత్ రావు, నారాయణ నాయక్, ఇన్స్‌పెక్టర్లు నరేష్, నగేష్, కిరణ్, రత్నం, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ నరేష్, రమేష్, వెంకటేశ్వర్లు, డాగ్ హ్యాండ్లర్స్ తిరుపతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# బి.బి.సి తెలుగు ఔట్‌రీచ్ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2 ప్రభాతవార్త :

జర్నలిజం విద్యార్థులకు ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్", బి.బి.సి. తెలుగు, జర్నలిజం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక ఔట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం ఆగస్టు 6(బుధవారం) ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రంలోని న్యూ సెమినార్ హాల్‌లో జరగనుంది అని విశ్వవిద్యాలయ జర్నలిజం విభాగాధిపతి డా. సంగాని మల్లేశ్వర్ తెలిపారు. ప్రస్తుతం బి.బి.సి. భారతీయ భాషల కార్యకలాపాలు "కలెక్టివ్ న్యూస్ రూమ్ (సి.ఎన్.ఆర్)" అనే సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ సంస్థ, జర్నలిజం విద్యార్థుల కోసం శిక్షణా కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందిస్తోంది. ఈ క్రమంలో, జర్నలిజం విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేందుకు ఈ ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో బి.బి.సి తెలుగు ప్రతినిధులు పాల్గొని, జర్నలిజం రంగంలోని తాజా పరిణామాలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వృత్తి అవకాశాలు, శిక్షణా కార్యక్రమాల గురించి వివరించనున్నారు. ఈ అవకాశాన్ని జర్నలిజం విద్యార్థులతో పాటు ఇతర విభాగాల విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని అయన ప్రకటనలో తెలిపారు.

# అడ్మిషన్‌ఫీజు తదితర ఫీజులను రద్దుచేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 2 ప్రభాతవార్త :




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ కి ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అడ్మిషన్ రికగ్నైజేషన్ తదితర ఫీజుల నుండి మినహాయింపు ఇవ్వాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ప్రతి విద్యార్థి వద్ద నుండి కాకతీయ యూనివర్సిటీ 1, 3, 5సెమిస్టర్స్ కి అడ్మిషన్ ఫీజు స్టూడెంట్ రికగ్నైజేషన్ ఫీజు స్పోర్ట్స్ ఫీజు స్టూడెంట్ వెల్ఫేర్ ఫండ్ వసూలు చేస్తుంది గత సంవత్సరం వరకు ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు ఈ ఫీజుల నుండి మినహాయింపు ఇచ్చేవారు కానీ ఈ సంవత్సరం వారి వద్ద నుండి ఈ ఫీజులు వసూలు చేయాలని యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారు. తక్షణం ఆ నిర్ణయాన్ని వెనుకకు తీసుకొని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజును రద్దు చేయాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు పేద బడుగు బలహీన బీసీ మైనార్టీ ఎస్సీ ఎస్టి విద్యార్థులు వారికి ఫీజులు ఆర్థిక భారం అవుతుందన్నారు. కావున తక్షణమే ఈ ఫీజులను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు ఆదిత్య బిక్షిత్ రెడ్డి, ఈశ్వర్ చరణ్, అక్షయ్, అంజద్, ప్రేమ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాచేసి ఆపై బెదిరింపులు

**తల్లి కూతురుపై ఆరుగురు**

**మూకుమ్మడి దాడి**

**మెడగొలుసు, ఫోన్ లాక్కుని**

**వార్నింగ్**

**ఇరు వర్గాలపై కేసులు**

**చేసిన పోలీసులు**

**న్యాయం కోసం ఎదురు చూస్తున్న**

**తల్లీ కూతుళ్లు**



*వరంగల్ క్రైం ఆగస్టు 2 ప్రభాతవార్త*

వారసత్వంగా సంక్రమించిన పొలాన్ని కబ్జా చేయడమే కాకుండా అడిగినందుకు మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అంగభలం ఆర్థ బలం ఉపయోగించి అక్రమ కేసులు బనాయించారు. ఆడ బిడ్డలని చూడకుండా తల్లి కూతుర్లపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. దాడి చేయడమే కాకుండా 5తులాల బంగారు గొలుసు సెల్ ఫోన్ నగదు లాక్కుని వార్నింగ్ ఇచ్చారు. చెప్పరాని చూపెట్టారని చోట గాయాలు చేసి పైసాచిక ఆనందం పొందారు. వాళ్ళ పొలాన్ని కబ్జాచేసి తిరిగి వారిపైనే కేసులు పెట్టిచ్చిన ఘటన హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు వడ్లకొండ విజయ తన కూతురు స్రవంతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తాత ముత్తాతల నుంచి సంక్రమించిన పొలం గ్రామ శివారులో 765/ఏ లో పది గుంటలు, 767/ఏ లో ఇరువై గుంటల పొలంలో వ్యవసాయం చేసుకుంటున్నారు. పక్కనే ఉన్న వడ్లకొండ శ్రీనివాస్ తనకున్న 767/ఏ లో 2గుంటల పొలాన్ని రెవెన్యూ అధికారులను తప్పుదారి పట్టించి 2గుంటల రికార్డును మార్చి ఇరువై గుంటలుగా, మరికొన్ని సంవత్స రాలకు 11గుంటలుగా రికార్డు మార్చుకుని పాసు బుక్కులు సంపాదించు కున్నాడు. అదేంటని ప్రశ్నిస్తే మహిళలమని చూడకుండా శ్రీనివాస్ కుటుంబం అల్లుడుతో సహా ఆరుగురు దాడి చేసి సుమారు 5తులాల మెడలో గొలుసు, నగదు సెల్ ఫోన్ లాక్కున్నారు. దెబ్బలు తిని ఎంజిఎంలో చికిత్స పొందుతు తెలిసిన వ్యక్తితో ఫిర్యాదు చేయించారు. దాడి చేసిన ఆరుగురిలో ఒకరిని తప్పించి తిరిగి దెబ్బలు తిని స్పృహ కోల్పోయిన బాధితులపై కేసు నమోదు చేశారు. రెండేళ్లుగా తహసీల్దార్ కర్యాలయం, కలెక్టర్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన న్యాయం జరగడం లేదు. పైగా దాడులు బెదిరింపుల పాలై ఇంట్లో ఉండి చికిత్స పొందుతు మంచాన పడాల్సి వచ్చింది. సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయక పోతే వడ్లకొండ శ్రీనివాస్ చేతిలో మా ప్రాణాలు పోతాయని కన్నీరు పర్యంతం అవుతున్నారు.

# పంట మార్పిడిపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్**

**సత్య శారద**

**మామూనూరు లో ఏరువాక**

**సాగుబడి కార్యక్రమంలో**

**పాల్గొన్న కలెక్టర్**

**ప్రధానమంత్రి చే వర్చువల్ గా పీఎం**

**కిసాన్ సమ్మన్ నిధి కార్యక్రమం**



*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

పంట మార్పిడిపై రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలోశనివారం ఏర్పాటుచేసిన ఖిఏరువాక రైతు బడి ఖి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వ్యవసాయ శాఖ డైరెక్టర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు లో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగాపీఎం నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్ వారణాసి నుండి వర్చువల్ గా నిర్వహించిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు వీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏరువాక రైతు బడి అనే కార్యక్రమాన్ని ప్రయోగాత్మక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దీనిని రైతులందరూ వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించాలని కలెక్టర్ రైతులకు సూచించారు.జిల్లాలో సన్న బియ్యం పంటతో పాటు కూరగాయలు, పందిరి సాగు మొక్కలు, కంది, పెసర, జొన్న, మొక్కజొన్న తదితర పంటలు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ విధి విధానాలను వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులు , వ్యవసాయ శాస్త్రజ్ఞులతో పంటలపై అవగాహన కల్పిస్తూ ప్రోత్సా హం కల్పించాల్సి ందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.జిల్లా వ్యవసాయ శాఖ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ గారు పంటల ఆరోగ్య దీపిక కార్డులను తయారు చేసి ఎరువుల వివరాలను పొందుపరిచే విధంగా తయారుచేసి రైతుల అవగాహన కల్పించడంలో రైతులు హర్షం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ రైతుల కొరకు జిల్లా కలెక్టర్ పంట ఆరోగ్య దీపిక కార్డులు అందించడం పట్ల కరతాల ధ్వనులతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, సైంటిస్టులు రైతులు పాల్గొన్నారు.

# ఐఐటి విద్యార్థిని గోలి సిందూజకు సేవా వెల్ఫేర్ సొసైటీ ఆర్థిక సహాయం

*వరంగల్ బ్యూరో, ఆగస్టు 2 ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన ఐఐటి విద్యార్థిని గోలి సిందూజకు సేవ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ వారి ఆధ్వర్యంలో 35000 వేల ఆర్థిక సహాయాన్ని అడ్వకేట్ కాలనీ లోని క్రేసన్ ట్రాస్ ఐటి సొల్యూషన్స్ కార్యాలయంలో నిర్వహించబడిన చేయూత కార్యక్రమం నిర్వాహకులు శనివారం విద్యార్థిని తల్లి తండ్రులు గోలి కవిత బాబులకు సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జూపాక రత్న ప్రణయ్ మాట్లాడుతూ... నల్లబెల్లి గ్రామానికి చెందిన పేద విద్యార్థిని గోలి సిందూజ జెఈఈ అడ్వాన్స్ లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్, ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంకు సాధించి ఐఐటి హైదరాబాద్ లో సీటు సంపాదించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదిగి తల్లి తండ్రులకు, గ్రామానికి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని అందుకు మా సంస్థ తరపున విద్యార్థిని చదువుకు అవసరమైన స్టడీమెడిరీయల్ కొరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింధుజ తల్లిదండ్రులు కవిత, బాబులు సంస్థ కోశాధికారి దూలం సందీప్ కమిటీ సభ్యులు అబ్దుల్ నయీమ్ క్రేసన్ ట్రాస్ ఐటి సొల్యూషన్స్ నిర్వహకులు శివప్రసాద్ రాజు రాము రాకేష్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు..







## నగర పరిధి లోని జంక్షన్ లను సుందరంగా తీర్చిదిద్దుతాం

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి జంక్షన్ ల స్థితి గతులు**

**శానిటేషన్ టౌన్ ప్లానింగ్ పరిశీలనలు...**

**స్పాంజ్ పార్క్ ల ఏర్పాటుకు స్థల పరిశీలన.**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ నగర పరిధి లోని జంక్షన్ లను సుందరం గా తీర్చిదిద్దాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి జంక్షన్ ల స్థితి గతులు శానిటేషన్ తో పాటు టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాలయం ముందు, జెమినీ టాకీస్ జంక్షన్, పోతన రోడ్ లో గల జెండా ప్రాంతం ముందు, రామన్నపేట స్థూపం వద్ద, బి ఆర్ నగర్ ప్రాంతం లో, ఉర్సు జంక్షన్, ఉర్సు బండ్ వినాయక నిమజ్జన ప్రాంతం, నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ మెట్టుగుట్ట జంక్షన్ ఫాతిమా జంక్షన్, రెడ్ క్రాస్ భవన్ వద్ద గల హనుమాన్ ఆలయం, హన్మకొండ కలెక్టర్ నివాస భవనం ముందు, కాళోజీ జంక్షన్ ములుగు రోడ్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో లో జంక్షన్ ల స్థితి గతులు శానిటేషన్ టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను పరిశీలించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూజెమినీ టాకీస్ జంక్షన్ ను విస్తరించి అభివృద్ధి చేయాలని పోతన నగర్ జంక్షన్ ప్రాంతం లో కల్వర్టు నిర్మించి గ్రీనరీ ఏర్పాటు చేసేలా చూడాలని ఉర్సు గుట్ట ప్రాంతంలోని జంక్షన్ వద్ద పక్షుల బొమ్మలకు పెయింటింగ్స్ వేయించి సుందరంగా తీర్చిదిద్దాలని ఉర్సు గుట్ట ప్రాంతం నుండి నాయుడు పెట్రోల్ పంపు వరకు డివైడర్ల మధ్యలో మొక్కలు నాటించాలని మెట్టుగుట్ట ప్రాంతంలో ప్రధాన రహదారి పై గల జంక్షన్ ను అభివృద్ధి చేయాలని ఇదే ప్రాంతంలో స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన మేయర్ డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంతంలో గల జంక్షన్ ను విస్తరించాలని, ఫాతిమా జంక్షన్ ప్రాంతంలో సందర్శించి అక్కడ ఉన్న వావ్ వరంగల్ లోగో ప్రాంతంలో మొక్కలు పెరిగి అట్టి లోగో దెబ్బతిని ఉందని అట్టి లోగో కు వెంటనే మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని కాళోజీ జంక్షన్ ప్రాంతంలో జంక్షన్ ను అభివృద్ధి చేయాలని, ములుగు రోడ్డు జంక్షన్ ను విస్తరించి అభివృద్ధి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. స్పాంజ్ పార్క్ ల ఏర్పాటుకు స్థల పరిశీలన... ఇటీవల సిడిఎంఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరంలో స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపించాలని కమిషనర్ కు సూచించిన నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణతో పాటు వర్షాకాలంలో నీటిని పీల్చుకొని భూమి లోకి పంపించి భూగర్భ జలాలను పెంపొందించడానికి వీలుగా స్పాంజ్ పార్క్ లను ఏర్పాటు చేయడానికి పోతన రోడ్డు తో పాటు బృందావన్ కాలనీలో రెండు చోట్ల మేయర్ కమిషనర్ లు స్థల పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇన్చార్జ్ ఎస్ ఈ, సిటీ ప్లానర్ మహేందర్, రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మాధవి లత ఏ సి పి రజిత సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను టి పీఎస్ లు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యారాధన వెండిపంచపాత్రలు మొక్కుబడిగా సమర్పణ



*చిల్పూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :*
త్రిపురారి కృష్ణమూర్తి, స్వరూపారాణి కుటుంబ సభ్యులు కాళేశ్వరం ముక్తేశ్వరస్వామి రిటైర్డ్ ప్రధానార్చకులు స్వామివారికి శనివారం సుమారుగా 770 గ్రాముల వెండీ రూ“92,338/ రూపాయల విలువగల నిత్యారాధన వెండిపంచపాత్రలు మొక్కుబడిగా సమర్పించుకుని ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ఆలయనికి అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు, సూపరింటెండెంట్ వెంకయ్య, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ సౌమిత్రి శ్రీరంగాచార్యులు అర్చకులు కృష్ణమాచార్యులు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంజిత్‌రెడ్డి



*చిల్పూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :*
చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛంఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలెపల్లి రంజిత్ రెడ్డి, నామాల మల్లేష్, పసుల వెంకటేష్, నామాలరవి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 2 ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీనవర్గాలకు అందించే ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కొనసాగుతుందని టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్‌పాషా, మాజీ కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబులు అన్నారు. శనివారం పట్టణంలోని 19వ వా ర్డులో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరైన ఆహార భద్రత రేషన్‌కార్డుల పంపిణీ లబ్దిదారులకు అందించి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కొక్క హామీని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు.రేషన్ లబ్దిదారులకు ఏ రాష్ట్రం లో అందించన విధంగా సన్నబియ్యం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అందిస్తున్న విషయం గుర్తు చేశారు. అలాగే రైతులకు ఏకకాలం లో రూ.2 లక్షల రైతు రుణమాఫీ, కార్పోరేట్ స్థాయిలో ఆరోగ్యశ్రీ పథకం కింద అందిస్తున్న మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బిటి రోడ్లు మంజూరు చేయడంతోపాటు జూలై చివరిలో సాగర్ నీటిని సాగుకోసం విడుదల చేసిన రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లయ్య,ముశం సత్యనారాయణ,సమ్మెట సుబ్బ రాజు,బెల్లంకొండ వెంకటనారాయణ,బొడ్డు గోవిందరావు,కోల మట్టయ్య,చిన్నం శ్రీనివాస్, లబ్దిదారులుపాల్గొన్నారు.

## చికిత్సపొందుతూ యువతి మృతి

*బచ్చన్నపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :*
చికిత్స పొందుతూ ఓ యువతి మృతి చెందిన సంఘటన మండలంలోని నక్కవానిగూడెంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆ గ్రామానికి చెందిన బైకాని బీరయ్య కుటుంబ సమేతంగా ఆరేండ్ల క్రితం నక్కవానిగూడెంకు వచ్చి కూలీనాలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో రెండు క్రితం తన కుమార్తె బైకాని ఉమరాణి(17) మామ ఐలయ్య పొలం వద్ద తండ్రి బీరయ్య మందు కొడుతుండగా ఏమైందో కాని గడ్డి మందు తాగింది. స్థితిలో ఉన్న అమెను వెంటనే జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడం వరంగల్లోలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా శుక్రవారం ఆర్ధరాత్రి ఉమ మృతి చెంది మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా దవాఖానాకు తరలించారు. ఉమ మృతికి కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## పుట్టిన ప్రతీ బిడ్డకు తల్లిపాలే శ్రేయస్సు



*బచ్చన్నపేట, ఆగస్టు2 ప్రభాతవార్త :*
పుట్టిన ప్రతీబిడ్డకు తల్లి పాలే శ్రేయస్సు కరమని బచ్చన్నపేట ఏఎన్ఎం శిరీష అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఆంజయ్యనగర్ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ గణపురం కవిత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలన్నారు. వాటినే ముర్రు పాలు అంటారని అన్నారు. అదే విధంగా ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టిస్తే వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు తప్ప ఎలాంటి పానీయాలు తాగించ కూడదన్నారు. టీచర్ కవిత మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం మూలంగా తల్లి, పిల్లా ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందన్నారు. బిడ్డ బిడ్డకూ దూరం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అంతే కాకుండా ఆరు నెలలు నిండాక అనుబంధ పోషకాహారం అందించాలన్నారు. దానికి తోడు తల్లిపాలు రెండేళ్లు కొనసాగించ వచ్చన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ మల్లిక, కవిత, ఆయా రాజేశ్వరీ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సమీర్

*రఘునాథపల్లి, ఆగస్టు2 ప్రభాతవార్త :*




జనగామ కలెక్టర్ షేక్ రిజ్వానా భాషా పుట్టిన రోజు పురస్కరించుకుని రఘునాథపల్లి మండల టోల్ ప్లాజా అధ్యక్షుడు మహమ్మద్ సమీర్ ఆధ్వర్యంలో పలువురు కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా జనగామలోని కలెక్టరేట్ ప్రాంగణంలో సమీర్ అతడి మిత్రులు శనివారం కలెక్టర్ రిజ్వానా భాషాకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షమీర్ మాట్లాడుతూ కలెక్టర్‌గా రిజ్వాన్ భాషా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జనగామ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. పేద ప్రజలకు నిరంతరంగా సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని, యంత్రాంగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కలెక్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సమీర్ కోరారు. కలెక్టర్ ఆయురారోగ్యాలతో ఉంటూ మరింతగా ప్రజా సేవలో, వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఆక్రమణల అడ్డాగా ఇందిరాచౌక్

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 2 ప్రభాతవార్త*
హుజూర్‌నగర్ పట్టణంలోని మిర్యాలగూడ, కోదాడతోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే చౌరస్తా అయిన ఇందిరాచౌక్ ప్రాంతం పూర్తిగా కబ్జాలమయంగా మా రుతుంది. దీంతో వచ్చి పోయే వాహనాలకు రహదారి ఇరుకుగా మారడటంతో నిత్యం ఇక్కడ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటం నిత్యకృత్యంగా మారింది. ఈ ప్రాంతంలో మూడు వైపులు ఉన్న షాపుల యజమానులు రహదారిని ఆక్రమించి తమ వ్యాపారాలు నిర్వహించు కుంటూ ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నారు

# జనగామ వార్త



## ఫర్టిలైజర్ షాపులు ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్



*జనగామ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :*
జనగామ పట్టణంలోని సుదర్శన్ ఫర్టిలైజర్ దుకాణంను శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ వివరాలను, ఇప్పటివరకు జరిగిన అమ్మకం వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా విషయంలో రైతులకు ఇబ్బంది కలిగించవద్దని, జిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సత్రంకాలనీలోని అంగన్వాడీకేంద్రంలో ఘనంగా తల్లిపాలవారోత్సవాలు



*జనగామ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :*
జనగామ జిల్లాకేంద్రంలోని సత్రం కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలవారోత్స వాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో యుపీఎస్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ తల్లిపాల తల్లిపాల ప్రాముఖ్యత గురించి మరియు తల్లులు బిడ్డలు ఆరోగ్యంగా ఉండడానికి కావలసిన తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి ముర్రుపాల ఆవశ్యకత గురించి, నార్మల్ డెలివరీల గురించి అవగాహన కల్పించారు. అదేవింగా సీజనల్ వ్యాధులు ఉండడం వలన డెంగ్యూ, మలేరియా వ్యాధులపై కూడా సంపూర్ణ అవగాహన కల్పించారు. అంగన్వాడీలో ఒక ఫోటో సంపూర్ణ ఆహారం ఆరోగ్యలక్ష్మీ అందరూ తినాలి ఆరోగ్యంగా ఉండాలి అంగన్వాడీలో ఇచ్చే బాలామృతం అన్ని పోషక విలువలు కలిగినదని, అది ప్రతి ఒక్క పిల్లవానికి 7నెలల నుంచి మూడు సంవత్స రాల వరకు తప్పనిసరిగా తినిపించాలని, శనివారం తల్లిపాల వారోత్స వాల కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వేముల స్వర్ణలత, ఆయా ప్రమీల, లక్ష్మీ గ్రూప్ సభ్యులు తల్లులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం

*నర్మెట, ఆగస్టు2 ప్రభాతవార్త :*



పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని ఆరునెలల వరకు డబ్బాపాలు తేనేనీరు అందించరాదని, తల్లిపాలే అందించాలని అంగన్వాడీ టీచర్లు తెలిపారు. తల్లిపాల వారోత్స వాల సందర్భంగా నర్మెటలో ఆయా కేంద్రాలలో శనివారం గర్భిణీలకు బాలింతలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పలుసూచనలు చేశారు. తల్లిపాలతో శిశువులలో రోగనిరోధకశక్తితో పాటు పూర్తిస్థాయిలో ఎదుగుదల ఉంటుందని అన్నారు. దీనితో పాటు బాలామృతం 9నెలలు నిండిన అనంతరం పోషక విలువలు కలిగిన ఆహారపదార్థాలు తల్లిపాలు అందించాలని తెలిపారు. రెండు ఏళ్ల వరకు బిడ్డకు తల్లిపాలు క్రమం తప్పకుండా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రజిత కుమారి, స్వరూప రాణి, శోభ, విజయలక్ష్మీ, సుజాన, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# ఏడు నెలలుగా అందని వేతనం

-ఆర్థిక ఇబ్బందులతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ విభాగంలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగికి ఏడు నెలలుగా వేతనం రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నాడు. బాధితుడు పట్టణానికి చెందిన నాగెల్లి ప్రమోద్ శనివారం విలేకరుల ముందు తన గోడును వెల్లబోసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ విభాగం డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్నాని తనకు నెలకు వేతనం రూ.19500 ఇచ్చే వారన్నారు. గత ఏడు నెలలుగా పనిచేయించుకుంటున్నారే తప్పా వేతనం ఇవ్వడం లేదన్నారు. తన వేతనం కావాలని ఆసుపత్రి సూపరిండెంట్‌ను అడుగగా కలెక్టర్ అనుమతి కావాలని దాటవేస్తున్నారన్నారు. ఇట్టి విషయమై కలెక్టర్‌కు తెలుపగా వేతనం మంజూరి చేయాలని చెప్పారు. ఇందుకు ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటి తీర్మాణం చేసి కలెక్టర్‌కు కాపి పంపినప్పటికి వేతనం మాత్రం ఇవ్వడం లేదు. దేవుడు వరమిచ్చిన పూజారి కరునించనట్లు కలెక్టర్ చెప్పినప్పటికి స్థానికి సూపరిండెంట్ తనకు



కలెక్టర్ వ్రాతపూర్వకంగా ఆదేశాలు ఇస్తేనే వేతనం విడుదల చేస్తామ ంటూ దాటవేస్తున్నారన్నారు. గతంలో వైద్య విధాన పరిషత్ నిధుల నుంచి వేతనాలు ఇచ్చే వారని ప్రస్తుతం కూడా ఇదే పద్దతిలో వేతనం ఇవ్వాలని అడుగగా కలెక్టర్ అనుమతి కావాలంటూ దాటవేస్తున్నారంటూ ఏడు నెలలుగా వేతనం రాకపోవడంతో కుటుంబ పోషన ఇబ్బంది అవుతుందని ఇప్పటికైనా అధికారులకు తనకు వేతనం మంజూరి చేయాలని కోరారు.

## నర్సంపేట వార్త

## వేముపల్లి సుబ్బారావును సన్మానించిన అయ్యప్పస్వామి దేవాలయ సమితి

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



డాక్టరేట్ అందుకున్న వేముల‌పల్లి సుబ్బారావుని నర్సంపేట అయ్యప్ప స్వామి దేవాలయ సమితి శనివారం సన్మానించారు. నర్సంపేట గీతాంజలి విద్యాసంస్థల అధినేత వేములపల్లి సుబ్బారావు 40 సంవత్సరాల నుండి విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. తన విద్యాసంస్థలలో పేద మరియు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తూ పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి డాక్టరేట్ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నర్సంపేట అయ్యప్ప స్వామి దేవాలయ సమితి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిరి కొండ మాధవశంకర్, సైఫా సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్, శ్రీరామ్ కిరణ్, మల్యాల ప్రవీణ్ కుమార్ బాదం రంజిత్ ప్రతాపనేని శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ఏరువాక కార్యక్రమంలో రైతులకు అవగాహన

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలోని మర్రినర్సయ్యపల్లి గ్రామంలో ఏరువాక రైతుల సాగు బడి కార్యక్రమంలో రైతులకు మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్ పలు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్తుతులు వారి సాగులో కలుపు నిర్వహణ లో తీసుకురావాల్సి న జాగ్రత్తలు. చిద పిడల నివారణలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి తెలియని జేసారు. అవసరము మేరకే ఎరువు వడలి మొతదుకు మించి వాడితే చిద పిడలు ఎక్కువ గా ఆశించి పంటకు నష్టం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ రైతు సేంద్రియ వ్యవసాయం విధానం వైపు అడుగులు వేసి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. రైతు లు పంటల ఎంపికలో వ్యవసాయ అధికారులు రైతుల వివిధ సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సంధ్య, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## జయముఖి ప్రొఫేసర్ డా.భరత్‌కుమార్‌కు డాక్టరేట్

చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫేసర్ డా.భరత్‌కుమార్ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. కంప్యూటర్ సైన్సు, ఇంజనీరింగ్ విభాగంలో ఎ సిగనిఫి కేన్ట్ ఇంప్రూవ్డ్ అప్రోచ్ ఫర్ సెక్యూర్ డేటా క్లాసిఫికేషన్ ఇన్ హైబ్రిడ్ క్లౌడ్ కంప్యూటింగ్ అంశంపై సమర్పించిన సిద్దాంత గ్రంథానికి భరత్ ఇన్స్టిట్యూట్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ చెన్నై నుండి డాక్టరేట్ వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ వి జానకి తెలిపి భరత్ కుమార్‌ని అభినందించారు. భరత్ ఇన్స్టిట్యూట్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ చెన్నై లోని కంప్యూటర్ సైన్స్, ఇంజనీర్ విభాగానికి చెందిన ప్రొఫేసర్ ఎస్. తైయాల్నాయకి పర్యవేక్షణ లో పిహెచ్‌డి పూర్తి చేశారన్నారు. డాక్టరేట్ పొందిన రామ భారత్‌కుమార్‌ని కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ పి శ్రీనివాస్ రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాలను సందర్శించిన రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్

చెన్నారావుపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాల, కళాశాలను రాష్ట్ర డిప్యూటి డైరెక్టర్ దుర్గాప్రసాద్ శనివారం సందర్శించారు. కళాశాలలో సంబంధిత రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే ల్యాబ్‌లను ఒకేషనల్ సంబంధించిన వంటి పరికరాల పనితీరు వంటి వాటిని పరిశీలించారు. అలాగే మధ్యాహ్నభోజన గది ప్రాంతానికి వెళ్లి భోజనం ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందించారు. మోడల్ పాఠశాల, కళాశాల రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు సమర్థవంతంగా పనిచేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అలాగే విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన మర్మత్తులపై హర్షం

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి మరమ్మత్తు సి ఎస్ ఆర్ నిధులు కేటాయించిన ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా మరియు వరంగల్ జిల్లా లోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మరియు నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన శిథిల వ్యవస్థలో ఉందని ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి అట్టి విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి చేరవేయగా సమస్యపై స్పందించి రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా, నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లకు సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను ఆదుకునేందుకు కృషిచేసిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశి ,ప్రసాద్, చరణ్ ,సాయి చందు, ప్రకాష్, బన్నీ, తేజ, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

నర్సంపేట పాకాల మహిళా బ్యాంకులో స్నేహితుల దినోత్సవం సందర్భంగా అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ ఈ లోకంలో తల్లితండ్రుల తర్వాత స్వచ్ఛమైన ప్రేమను పంచేది స్నేహితులే అని అన్నారు. కష్టసుఖాల్లో తోడుండి మంచి చెడులను ఆలోచింపజేసే స్నేహితులను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ కార్యదర్శి ఇమ్మడి పద్మ, డైరెక్టర్ గొర్రె రాధా గండు శ్రీదేవి వనజ మంజుల మాణిక్యం స్పందన కీసర విజయతోపాటు పలువురు పాల్గొన్నారు

## నాల్గవ అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని 4 అంగన్వాడీ కేంద్రంలో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్లభారతి తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సెక్టార్ సూపర్వైజర్ శ్రీ. రమ గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు ఇచ్చే పాలను ముర్రు పాలు అంటారని, ముర్రు పాలు త్రాగించడం ద్వారా నిరోధక శక్తి బిడ్డకు పుట్టిన వెంటనే అందుతుందని తెలిపారు. ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డల ఆప్యాయత పెరగడంతో పాటు ఆరోగ్యవంతమైన బిడ్డను చేసిన వారు అవుతారని, బిడ్డకు ఆరు నెలలు పూర్తి అయ్యేంతవరకు ఎలాంటి పోత పాలు కానీ,సీసా పాలు కానీ ఇవ్వవద్దని తెలిపారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాత అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలామృతాన్ని బిడ్డకు తినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, అంగన్వాడీ టీచర్ గౌసియా, శిశిని అధ్యక్షురాలు భాగ్య, శిశి రజిత, ఆశ కార్యకర్త రమ, తల్లులు మోనిక, సువార్త, అనూష, శ్రీలేఖ, అనిత, జ్యోతి, సుమలత, నాగజ్యోతి, సౌమ్య, వజ్రమ్మ, శోభ, రాజా తల్లులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా భాధ్యతలు స్వీకరించిన పసరగొండ రవి

నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల నూతన ఎంపిడివోగా పసరగొండ రవి శనివారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపరిండెంట్ ఎండి అబిద్ అలీ, సీనియర్ అసిస్టెంట్ శారదామని, జూనియర్ అసిస్టెంట్ శైలజ, వరం జ్యోతి, టైపిస్ట్ గంగాధర్ ఈ పంచాయతీ ఆపరేటర్ రఘువరన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణిలో బి.ఎం.ఎస్ రాజీలేని పోరాటం

భూపాలపల్లి, ఆగష్టు 02, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 6 ఇంక్లైన్ లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో ద్వారా సమావేశానికి పిట్ కార్యదర్శి పునీత్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు బ్రాంచి ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ,సింగరేణి మరియు బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం చేపట్టిన ఉద్యమానికి సంబంధించిన పోరాట కార్యక్రమంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను.సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కోసం చిత్త శుద్ధి లేకపోవడం అదేవిధంగా కోల్ బెల్ట్ ఎంఎల్ఏ ల సర్వత్రిక ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలు 2 సంవత్సరాల నుండి కార్మిక సమస్యలపై మాట్లాడకుండా ప్రభుత్వ గద్దెనెక్కాక కార్మిక హామీలను విస్మరించి, సింగరేణి సంస్థ లో ప్రభుత్వ అధికార బల రాజకీయ జోక్యం తో సింగరేణి సంస్థను నిట్టనిలువునా ముంచుతున్న అధికార పార్టీ ప్రభుత్వం తిరును ప్రతి ఒక్క కార్మిక సంఘం సింగరేణి సంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాలకోసం ఎదిరించి రాజకీయ జోక్యాన్ని నివారించాల్సి న అవసరం ఉందని



కోరుతున్నాం,కార్మికులకు ఇచ్చిన హామీలు:1. సింగరేణి కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కారం ద్వారా విజిలెన్స్ కేసుల శాశ్వతం గా పరిష్కారం చేయడం. 2. సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోల్ బెల్ట్ లో నిర్మించడం.3 కార్మికుల స్వంత ఇంటి కళ, రెండు గుంటల స్థలం ఇప్పించుట, 4 అన్ని క్యాటగిరిల కార్మికులకు మెరుగైన క్యాడర్ స్కీం లు అమలుచేయడం, 5 నూతన బొగ్గు గనులు సింగరేణికి తీసుకరావడం, సింగరేణి లో కారుణ్య నియామకాల ద్వారా నూతన ఉద్యోగాల కొనసాగింపుతోపాటు 6 సింగరేణి లో నూతన ఉద్యోగాల నోటిఫికేషన్ లు ఇవ్వడం వంటి హామీలు 7 సింగరేణి పబ్లిక్ సెక్టర్ సంస్థను పరిరక్షించడం కోసం ప్రభుత్వ బకాయిలు సకాలం లో చెల్లించి సంస్థను ఆదుకోవడం.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు ఎన్నికల్లో మరియు రాష్ట్రంలో సర్వత్రిక ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి పూర్తిగా కార్మిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయి. కోల్ బెల్ట్ లో ఎంఎల్ఏలుగా గెలిచిన నాయకులు సింగరేణి సంస్థను జేబు సంస్థగా మార్చుకొని రాజకీయ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవడం దురదృష్టకరం. సింగరేణి మరియు బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం కార్మికుల ఉద్యోగ భద్రత కోసం చేపట్టిన ఉద్యమానికి కార్మికులు కార్మిక సంఘాలు కలిసి రావాల్సిందిగా కోరుతున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో కేటీకే 6 పిట్ కార్యదర్శి పునీత్ రావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో బీఎంఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజంధర్ , బ్రాంచి కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్ , రాసకట్ల నరసింహారావు శ్రవణ్ కుమార్ , పాండ్రాల మల్లేష్, బ్రాంచి నాయకులు, చిలక కనకయ్య, చిట్యాల ప్రవీణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు, ఓరమ్ లక్ష్మణ్ , అల్లం శ్రీనివాస్ , రాసకట్ల సాగర్, రమేష్, సుభాష్ , కుంట సాగర్, శివప్రసాద్, అన్నం శ్రీనివాస్, సాంబన్న, భాస్కర్, కేటీకే 8 ఇంక్లైన్ పిట్ కార్యదర్శి అడప రాజు, నాయకులు హాజరైనారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పదోన్నతి పొందిన నర్సింగ్ సూపరింటెండెంట్

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 02, (ప్రభాతవార్త):



జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ చీఫ్ నర్సింగ్ సూపరింటెండెంట్ గా డి ఉమేశ్వరి పదవి బాధ్యతలు స్వీకరించారు. వారు గతంలో కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో డిప్యూటీ నర్సింగ్ సూపరెంటెంట్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై భూపాలపల్లి లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు బదిలీ అయ్యారు. వారికి డిపార్ట్మెంట్ ఆఫ్ నర్సింగ్ (డాన్ ) నర్సింగ్ విభాగం తరపున శుక్రవారం స్వాగత సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్స్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ మరియు నర్సింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ సిబ్బంది కార్యవర్గం ఎన్నిక

భూపాలపల్లి, ఆగష్టు 02, (ప్రభాతవార్త)



భూపాలపల్లి మున్సిపల్ కార్మికులందరూ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నికలు సంకటి సదయ్య, బిల్ కలెక్టర్ గారు అధ్యక్షునిగా, కల్లేపల్లి తిరుపతి, ఉపాధ్యక్షునిగా మరియు నగవత్ రాజేందర్ (బద్రి) ప్రధాన కార్యదర్శిగా, క్యాషియర్ రాపర్తి జంపయ్య, గౌరవ అధ్యక్షులు బండారి బాబు, నన్నపు ప్రకాష్, ముఖ్య సలహాదారులు ఒరుగంటి రాజేందర్, జనగాని వెంకటేశ్వర్లు మరియు మెంబర్స్ అల్లూరి మంజుల, ఏకు సునీత అంతడుగుల సతీష్ గార్లను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ శ్రీయుత బిర్రు శ్రీనివాస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కార్మికులందరూ పాల్గొనడం జరిగింది. ఎన్నిక కాబడిన వారు వారిని ఎన్నుకున్నందుకు కార్మికులందరికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ అసత్య ప్రచారం

మహబూబాబాద్ టౌన్,ఆగష్టు2.(ప్రభాతవార్త):



బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ సభ్యులు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్‌రావులు బనకచర్లను ముందు పెట్టి ప్రాంతీయ విభేదాలు సృష్టించి తెలంగాణలో తెలుగుదేశం ఎదుగొద్దనే దురుద్దేశ్యంతో విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిలో రెండు తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉండాలని నారా చంద్రబాబునాయుడు పలు సందర్భాల్లో తన ఆకాంక్షను వెల్లడించారన్నారు. టిడిపి ఎదిగితే తన పార్టీకి మనుగడ కష్టమవుతుందని, ఓర్వలేక బిఆర్ఎస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ తమ ఉనికిని కాపాడుకోవాలని చూస్తున్నారన్నారు. ఇలాంటి అనాలోచిత చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వెంకటనారాయణ, పిట్టల రాము, మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, పట్టణ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం

# రైతులకు శాపం

**ఎరువులకు లింకు యధావిధిగా కొనసాగుతుంది**

**లబోదిబో మంటూ న్న రైతన్న లు**

**కొనబోతే కొరివి... అమ్మబోతే అడవి**

చిట్యాల, ఆగష్టు 2 (ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా , రైతులకు సరిపడా ఎరువులను అందించాలనే లక్ష్యంతో ఉంది. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఎరువుల కోసం రైతు లు పడరాని పాట్లు పడాల్సిన దుస్థితి నెలకొంది. గత నాలుగు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వయంగా రంగంలోకి దిగి మండలంలో విస్తృతంగా పర్యటించి, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను, మన గ్రో మోర్ కేంద్రాలను, ఒరుగల్లు డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీలను సందర్శించి, యజమానులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేసిన ఆయా కేంద్రాల యజమానులు వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. శుక్రవారం ఏ డి ఏ ఎన్ రమేష్ ఎరువులకు ఇతర వస్తువులను లింకు పెట్టకుండా ఎరువులు అందించాలని ఆదేశాలిచ్చా రూ ఇంతవరకు బాగానే ఉన్నా.... మండలం లోని యజమానుల తీరు మాత్రం మార లేదు. ఎరువుల కోసం వెళ్లిన రైతులకు ఇతర మందు లు, కొనుగోలు చేయాలని లింకు పెడుతూ రైతన్న లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. కొనబోతే కొరివి... అమ్మబోతే అడవి అన్న చందంగా తమ పరిస్థితులు ఉన్నాయని రైతులు లబోదిబోమంటున్నారు. లింకులు లేకుండా ఎరువులు అమ్మ అమ్మబోమని, లేదంటే నో స్టాక్ బోర్డు చూ పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిపైన వర్షాలు లేక... వేసిన పంటలను దక్కించుకునేందుకు తాము పడరాని పాట్లు పడుతున్నట్లు చెబుతున్నారు. వేసిన పంటను కాపాడుకునేందుకు ఎరువుల కోసం వెళితే ఇతర మందులు కొనుగోలు చేయాలని లింకు లు పెడుతూ తమని ఆర్థికంగా వేధింపులకు గురి చేస్తున్నారని బాహాటంగా చెబుతున్నారు. రైతుల పరిస్థితులను ఆకలింపు చేసుకుని వ్యవసాయ శాఖ అధికారులు నిద్ర మత్తు వీడి షాపులను పర్యవేక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి లింకులు లేకుండా తమ అవసరం మేరకు ఎరువులను అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూ కబ్జాకి పాల్పడిన ఇద్దరి వ్యక్తులు అరెస్టు

భూపాలపల్లి, ఆగష్టు 02, (ప్రభాతవార్త)



భూపాలపల్లి పట్టణంలోని కొంపెల్లి శివారులో 8 ఇంక్లైన్ మైన్ దారి పక్కన గల సర్వే నెంబర్ 172లో భూమి లేకపోయినా భూమి ఉన్నట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. కొంపెల్లి శివారు సర్వేనెంబర్ 172 లో తనకు భూమి లేకపోయినా భూమి ఉన్నట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించిన శ్రీ రామోజు మహేందర్ s/o జనార్ధన్, వయసు: 53 సంవత్సరాలు, నివాసం: గోపాలపూర్ హనుమకొండ అనే వ్యక్తి, భూపాలపల్లి చెందిన భూక్యా సురేష్ s/o సమ్మయ్య, 31 సంవత్సరములు అనే అతనికి 20 గుంటలు అమ్మినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి తనని బెదిరిస్తున్నారని కోనారి రవీందర్ రెడ్డి s/o మల్లారెడ్డి ,కి/o భూపాలపల్లి అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ అనంతరం అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లుగా భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపినారు. ఈ క్రమంలో ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పిడి యాక్ట్ లు కూడా పెడతామని తెలిపినారు.

## ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

కాటారం, ఆగష్టు 2, (ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని వైటీసీ కేంద్రాన్ని శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ పరిశీలించారు. రానున్న జడ్పీటీసీ, ఎంపిటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రపోజ్ చేసిన భద్రతా గదులను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. వారి వెంట కాటారం ఎంపీడీఓ అడ్డూరి బాబు, కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# రైతులు యూరియా వాడకాన్ని మోతాదులో వాడాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు2,ప్రభాతవార్త:




రైతులు యూరియా వాడకాన్ని తగిన మోతాదులోనే వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. కృషివిజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్తలు శనివారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన పి.యం కిసాన్ సమ్మాన్ కార్యక్రమాన్ని రైతులకు ఆన్‌లైన్‌లో నిదుల విడుదలను వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20500కోట్ల రూపాయలను 9.70లక్షల మంది రైతులకు ఆన్‌లైన్ ద్వారా రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. రైతులు యూరియాను అధిక మోతాదులో వాడొద్దని, అలా వాడితే వాతావరణ కాలుష్యంతో పాటు భూమి సారవంతం దెబ్బతింటుందన్నారు. రైతులు సేంద్రియ పద్ధతుల వైపు మొగ్గుచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ శాస్త్రవేత్త సుహాసిని, కెవికె మల్యాల కోఆర్డినేటర్ క్రాంతికుమార్, మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, ఏఈవోలు సాయిప్రకాష్, ఎం.రంజిత్‌కుమార్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఉద్యమనాయకుడు లక్ష్మయ్య ఆశయసాధనలో పురోగమిద్దాం

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు2,ప్రభాతవార్త:



కార్మిక ఉద్యమనాయకుడు తెలబోయిన లక్ష్మయ్య ఆశయ సాధనలో పురోగమిద్దామని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. శనివారం లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మయ్య విద్యార్థి దశ నుండే విప్లవ భావాలతో విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి కార్మిక రాజ్యస్థాపనే ధ్యేయంగా విప్లవ కార్మిక సంఘాన్ని అంటిపెట్టుకొని సమసమాజ స్థాపనకై నిరంతరం కృషిచేశారన్నారు. వారి ఆశయం కోసం ఐఎఫ్‌టియు కార్యకర్తలం వారు అందించిన జెండాను ముందుకు తీసుకెళ్లినప్పుడే అతనికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం, లింగ్య, పర్వత కోటేష్, శివారపు శ్రీధర్, నాగేశ్వరావు, శోభన్, జబ్బార్, యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

# రైసింగ్ సన్ స్కూల్లో బోనాల సందడి

చిన్నగూడూరు,ఆగస్టు2,ప్రభాతవార్త:

బోనాల జాతరను పురస్కరించుకొని శనివారం చిన్నగూడూరు మండలకేంద్రంలోని రైసింగ్ సన్ స్కూల్లో బోనాల పండుగను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి బోనాలను తయారుచేసి సాంప్రదాయ వస్త్రాలు ధరించి బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. ఇలాంటి పండుగలు నిర్వహించుకోవడం ద్వారా విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయాలను నేర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కాలునాయక్, ప్రిన్సిపల్ సంతోష్, అబ్రహం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భూమి ఉన్న వారందరికి పట్టాలు వస్తాయి

**-రైతుసంఘం కమిషన్ నాయకులు ఎం.సునీల్**

బయ్యారం,ఆగస్టు2,ప్రభాతవార్త:



భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూభారతి చట్టంలో తప్పకుండా పట్టాలు వస్తాయని రాష్ట్ర రైతుసంఘం కమిషన్ సభ్యులు, భూభారతి రూపకర్త ఎం.సునీల్ అన్నారు. శనివారం మండల తహశీల్దారు నాగరాజు, మండల వ్యవసాయ అధికారి రాంజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో వారు పాల్గొనగా రాష్ట్ర ఆదర్శ రైతు సంఘం అధ్యక్షులు లింగయ్య ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూమి సునీల్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు చేసేందుకు గత 20సంవత్సరాల నుండి నిర్విరామంగా కృషిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ వచ్చిన అనతికాలంలోనే వ్యవసాయ శాఖకు కమిషన్ వేసి రైతుల సాదకబాధకాలను తీర్చేందుకు కృషిచేస్తున్నారన్నారు. ప్రతి రైతుకు సర్వే ఆధారంగా భూపట్టాలు పంపిణీ చేసి అసలైన రైతులకు లబ్ధి చేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతుకు భూభారతి చట్టం ద్వారా పట్టాలు వస్తాయని రైతులు అధైర్యపడొద్దన్నారు. పలువురు రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, లీఫ్ సంస్థ బాధ్యులు రాజేందర్‌రెడ్డి, హరిప్రసాద్, అభిలాష్, వాసం ఆనంద్, ప్రవీణ్‌రెడ్డి, మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్, సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్, వెంకటపతి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, నాగేశ్వరరావు, వెంకటరామయ్య, ఏఈవోలు పాల్గొన్నారు.

# మీ సేవలో నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవు

**-ఈడీఎం శ్రీకాంత్**

కాటారం, ఆగష్టు 2, ప్రభాతవార్త



మీ సేవా ద్వారా అందించే పౌర సేవలకు ప్రభుత్వంనిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవని ఈడీఎం శ్రీకాంత్ స్పష్టం చేశారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం అని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.

# కాళేశ్వరంలో 12న బహిరంగ వేలం

కాళేశ్వరం, ఆగష్టు 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థాన కార్యాలయం వద్ద ఈనెల 12న ఇ-టెండర్, సీల్డ్ టెండర్, బహిరంగ వేలంను నిర్వహించడం జరుగుతుందని ఆలయన సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. షాప్ నెంబర్ 6లో స్వీట్ హౌస్ నడుపుకునే హక్కు కోసం డిపాజిట్ రూ.100,000/-, షాఫ్ నెంబర్ 1లో పూలు, పూల దండలు అమ్ముకునే హక్కు కోసం రూ.2,00,000/-, షాప్ నెంబర్ 2లో పాదరక్షలు, బ్యాగులు, లగేజి భద్రపరుచుకునే హక్కు కోసం రూ.30,000/-, సులబ్ కాంప్లెక్స్ నడుపుకునే హక్కు కోసం రూ.30,000/-, ఫోటోలు, చరిత్ర పుస్తకాలు అమ్ముకునే హక్కు కోసం రూ.1,00,000/-, భక్తుల ఫోటోలు తీసుకునే హక్కు కోసం రూ.50,000ల డిపాజిట్ సొమ్ము ఉంటుందని, టెండర్ షెడ్యూల్ ధర రూ.500లు కాగా వేలం దక్కించుకున్న వారి కాలపరిమితి 01.10.2025 నుండి 30.09.2027 రెండు సంవత్సరముల వరకు ఉంటుందని తెలిపారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# భావితరాలకు స్ఫూర్తిదాయకం పింగలి వెంకయ్య

బయ్యారం,ఆగస్టు2,ప్రభాతవార్త:



జాతీయ పతాక రూపకర్త పింగలి వెంకయ్య భావితరాలకు స్ఫూర్తిదాయకమని బయ్యారం సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పింగలి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింగలి వెంకయ్య తెలుగు వారు కావడం మనందరికి గర్వకారణం అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు గడించారన్నారు. దేశానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

# సైబర్‌క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై తిరుపతి**

బయ్యారం,ఆగస్టు2,ప్రభాతవార్త:




సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాంటి డ్రగ్స్, సైబర్‌క్రైమ్‌పై అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు యాంటి డ్రగ్స్ పట్ల కలిగే నష్టాలను వివరించారు. విద్యార్థులు సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత వివరాలు, ఫోటోలు షేర్ చెయొద్దన్నారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజమణి, ఎన్ఎస్ఎస్ పిఒకె సంతోష్, అధ్యాపకులు రాజు, కుమారస్వామి, స్నేహ, వెంకటలక్ష్మి, రాములు, బిక్షం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కెమిస్ట్,డ్రగ్గిస్ట్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు2,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటిలో కెమిస్ట్,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఐఎంఎ హాల్లో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరైయ్యారు. అసోసియేషన్ అధ్యక్షులుగా పేరాల సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శిగా సోమ పురుషోత్తం, కోశాధికారిగా బెజగం రాజు, నూతన సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేయాలన్నారు. జిల్లా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**తాడిచెర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం**



*మల్హార్ రావు, ఆగస్టు 2, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని మరియు గ్రంథాలయ భవనాన్ని శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు సౌకర్యాలు, గౌరవం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ గ్రామంలో రైతుల సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందిని పేర్కొన్నారు. ఈ క్రమంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన సహకార సంఘ కార్యాలయం, గోదాం భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం, రూ.7.80 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి రైతు వేదిక వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, రూ.3.5 లక్షలతో పిఏసిఎస్ వద్ద నిర్మించనున్న ఆర్చిగేట్ నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయ ప్రహరి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సహకార సంఘం కార్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంత రైతులకు బ్యాంకు సేవలు, వ్యవసాయ రుణాలు మంజూరు సులభతరం అవుతుందన్నారు. బ్యాంకులో లాకర్లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాడిచర్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం. కసరత్తులు కృషి చేస్తుందని, తాడిచెర్ల సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుందని వెల్లడించారు. అధునాతన హంగులతో గ్రంథాలయం ఏర్పాటు ద్వారా విద్యార్థులకు, ప్రజలకు అవసరమైన పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ వనరులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లభించని వారి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదు పెద్ద ఎత్తున చేపట్టినట్లు తెలిపారు. తొమ్మిది రోజుల్లో రైతులకు 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ద్వారా అందించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు చేపట్టామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, ఉపాధి హామీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ తాడిచర్ల సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, మహాదేవపూర్ ఏడీఏ శ్రీపాల్ తహసీల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తిరుప్పావడసేవా

*నర్సింహులపేట... ఆగస్టు 3,, ప్రభాతవార్త,,*



నర్సింహులపేట గ్రామంలో ని ఇంద్రకీలాద్రి పర్వతం పై వెలిసిన శ్రీ వెంకటేశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మల ఆలయంలో రెండవ సారి తిరుప్పావడ సేవా (అన్న కూటోత్సవం) కార్యక్రమం శ్రావణ మాసంలోని శనివారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యానిర్వహణాధి కారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నందనాచార్యులు, రాంబాబు చార్యులు వేద మంత్రోచరణల మధ్య ప్రత్యేక పూజలు , అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి చక్కెర పొంగిలి, దద్ధోజనం, పులిహోరతో పాటు పలు రకాల తీర్థప్రసాదాలు తయారు చేసి , స్వామి వారి మూలవిరాట్ , అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పలు రకాల పూలమాలతో, తులసీ మాలలతో అలకరించి తిరుప్పావడ సేవా (అన్నకూటోత్సవం) కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్యలు , భక్తులు, గ్రామస్థులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 2*

మనిషి జీవించడానికి ప్రాణవాయువు ఎంతో ముఖ్యమని అది కేవలం చెట్లు పెంచడం ద్వారానే వస్తుందని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని విజ్ఞాన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గంజి అర్చన రెడ్డి పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో శనివారం రోజున పాఠశాల ఆవరణంలో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమం మొక్కలు నాటి నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న 3 వ తరగతి విద్యార్థిని భారీ శివాక్ష తో మొక్కలు నాటించారు ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజుకు ఒక మొక్క నాటాలని అదేవిధంగా మనకు అందుబాటులో ఉన్న ఫలాల విత్తనాలు అడవిలో చల్లాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు ఆ విత్తనాలు మొలకెత్తి వృక్షాలుగా మారుతాయని వాటి నుంచి వచ్చే ఫలాలు అడవి ప్రాణులకు పరోక్షంగా ఆహారం అందించిన వాళ్ళం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్, కుంచాల నిర్మల, మద్దెల నీరజ, యనమల్ల అనిత, కొణతం స్వప్న, తోట అనిత, బోళ్ళ సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## రేషన్‌కార్డుల పంపిణీతో కళ నెరవేరింది

*నెల్లికుదురు, ఆగస్టు 2, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న తరువాత అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రేస్ ప్రభుత్వం రేషన్‌కార్డులను అందచేస్తుండటంతో పేదోడి కళ నెరవేరిందని మండలంలోని రావిరాల కాంగ్రేస్ గ్రామశాఖ అధ్యక్షులు బండపల్లి కృష్ణ అన్నారు. శనివారం రావిరాల గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్‌కార్డుల లబ్ధిదారులకు ప్రభుత్వం తరుపున అందచేసిన మంజూరి పత్రాలను స్దానికి రేషన్‌డీలర్ కత్తుల గిరిజతోపాటు స్దానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు అందచేసినట్లు తెలిపారు.

## ఎంపిడివోని కలిసిన దళిత విద్యావంతుల వేదిక సంఘ సభ్యులు

*నల్లబెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త*



నల్ల బెల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నల్లబెల్లి మండలం ఇంచార్జి ఎంపీడీవో రవి ని తెలంగాణ దళిత విద్యా వంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా దళిత సంఘాల బాధ్యులు కలిసి మిఠాయి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ విధి నిర్వహణ లో మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించాలని మండలంలోని వివిధ పనుల నిమిత్తం విచ్చేసినటువంటి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నిరుపేదలైనటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ కమ్యూనిటీ వారికి విరివిగా సేవలందించాలని తద్వారా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విష్ణు శ్రావణ్, గంగాధర్, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ కల్లేపల్లి రఘువరన్, ఎర్రబెల్లి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## కేసులను త్వరగా పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలి

**- హైకోర్టు జడ్జి జూకంటి అనిల్‌కుమార్**

*జనగామ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :*

సత్వర న్యాయంలో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకుగాను న్యాయవాదులు సహకరించాలని హైకోర్టు జడ్జి, జనగామ పోర్ట్ పోలియో జడ్జి జూకంటి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం జనగామ జిల్లాకోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన క్యాంటీన్, జిరాక్స్ సెంటర్‌ను ఆయన ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. వృత్తిపరంగా ఎదురయ్యే సవాళ్ళని ఎదుర్కొనే క్రమంలో కలిగే ఒత్తిడిని కోర్టుఆవరణలో వదిలిపెట్టి ఇంటికి ప్రశాంతమైన మనసుతో వెళ్లాలని న్యాయవాదులకు సూచించారు. బార్ బెంచ్ సమన్వయంతో పనిచేసి కేసులను స్పీడి డిస్పోజల్ చేయడంలో సహకరించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్లో 10ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న కోర్టు నిర్మాణ పనులకు పరిపాలన అనుమతులు త్వరలోనే రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, సీనియర్ సివిల్ జడ్జిలు సి.విక్రమ్, సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి శశి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దండబోయిన హరిప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు ప్రసాదరావు, జాన్‌రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, డిఫెన్స్ న్యాయవాది మంచాల రవీందర్, కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల హక్కుల కోసం గిరిజన సమాఖ్య పోరాటం

### గూడూరులో గిరిజనసమాఖ్య ర్యాలీ, జిల్లా మహాసభ



*గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని అన్ని గిరిజన తెగల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గిరిజన సమాఖ్య నిరంతర పోరాటాలు చేస్తున్నదని సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా రాంమూర్తినాయక్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన గిరిజనసమాఖ్య జిల్లా రెండవ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధిని మరిచిపోయారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను కాళ్వేరం ప్రాజెక్టుకు మళ్లించి గిరిజనుల హక్కులను కాలరాసిందన్నారు. ట్రైకార్ రుణాలను పెండింగ్‌లో ఉంచి ఆ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాన్చివేత ధోరణిని విడిచిపెట్టి గిరిజనాభివృద్ధికి నిధులు విడుదల చేసి తండాలు, గుడాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసారని, అప్పుల పాలైన సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పోకడలను అనుసరించకుండా వెంటనే గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేసారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ గిరిజనసమాఖ్య ఏదో ఒక గిరిజనతెగ గురించి మాత్రమే పని చేయడం లేదని, 33 తెగల సమస్యలపై పాలకులతో పోరాడుతున్నదని అన్నారు. జిల్లాలోని బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి ఈ ప్రాంత గిరిజన, ఆదివాసీ యువతకు ఉద్యోగవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ట్రైబల్ డిక్లరేషన్ పేరుతో ఎస్టీలకు పదిశాతం రిజర్వేషన్ కల్పిస్తామని నాడు పిసిసి అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విశయాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేసారు. గిరిజన గూడాల్లో ఎదుర్కొంటున్న పోడు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. గిరిజనబిడ్డ రాష్ట్రపతిగా ఉన్న దేశంలో ఆదివాసీలపై జరుగుతున్న దాడులను పట్టించుకోవడం లేదని, ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా మహాసభకు ముందు గిరిజనసమాఖ్య నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అంగడి సెంటర్ నుండి సభాస్థలి వరకు ర్యాలీ నిర్వహించి సమస్యలపై నినదించారు. లావుడ్యా రాము, బాదావత్ పద్మల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ, గిరిజనసమాఖ్య రాష్ట్ర, జిల్లా నాయకులు బి అజయ్‌సారథిరెడ్డి, రామ్మూర్తి, మాలోతు రవీందర్, వాక్యా, రాము, బావుసింగ్, విజయ్, మల్లయ్య, లక్ష్మణ్‌పమార్, దేవేందర్, శ్రీను, కుమార్, నవీన్, వెంకన్న, రవి, శ్రావణ్, అశోక్ పాల్గొన్నారు.




## ఇందిరమ్మ కమిటీపై ఆరోపణలు సరికాదు

*గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త*

ఇందిరమ్మ గృహనిర్మాణ లబ్దిదారుల ఎంపికకు సంబంధించి ఇందిరమ్మ కమిటీపై చేస్తున్న ఆరోపణలు సరికాదని గూడూరు గ్రామపంచాయతి ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు. పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో దయ్యాల కొమురమ్మ పేరుతో ఇద్దరు ఉన్న కారణంగా ఇందిరమ్మ లబ్దిదారులుగా ఎంపికలో ఒకరికి బదులుగా ఒకరికి ఐడి ప్రాసెసింగ్ జరిగిందని, దీంట్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను భాధ్యులను చేస్తూ ఆరోపణలు చేయడం, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం సరైంది కాదని అన్నారు. ఆరోపణలు రుజువు చేయాలన్నారు. దయ్యాల కొమురమ్మ పేరుతో ఉన్న ఇద్దరికి కూడా ఇందిరమ్మగృహాలు మంజూరు చేయిస్తామని అదేవిధంగా గ్రామపంచాయతి పరిధిలో అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు.

## రెవెన్యూ గ్రామపరిధిలో పెసా సభలు నిర్వహించాలి

*గూడూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త*

గూడూరులో మద్యం దుకాణాల ఏర్పాటు విశయంలో గూడూరు రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న గ్రామపంచాయతిల్లో కూడా పెసా గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేయించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు డిమాండ్ చేసారు. గూడూరు రెవెన్యూ గ్రామపరిధిని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం గూడూరు గ్రామపంచాయతి పరిధి వరకే శనివారం పెసాగ్రామసభ నిర్వహించి మద్యం దుకాణాల ఏర్పాటుపై తీర్మానాలు చేయడం సరైంది కాదన్నారు. మర్రిమిట్ట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో కూడా పెసా గ్రామసభలు నిర్వహించి వారి అభిప్రాయాలు కూడా తీసుకొని తీర్మానాలు చేయాలని, ఆ తర్వాతనే మద్యం దుకాణాల మంజూరుకు ఎక్సైజ్‌శాఖ చర్యలు చేపట్టాలని నాగేశ్వర్‌రావు కోరారు.

## అనారోగ్యం కారణంతో ఆత్మహత్య

*కేసముద్రం, ఆగస్టు 2, ప్రభాతవార్త*

గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో భాధపడుతూ జీవితంపై విరక్తి చెందిన మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన మల్లూరి నర్సమ్మ (60) పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కేసముద్రం ఎస్ఐ నరేష్ తెలిపారు. తమ వ్యవసాయబావి వద్ద శనివారం ఉదయం పురగులమందు తాగి ఇంటికొచ్చిన నర్సమ్మను ఆమె కోడలు అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించిందని, చికిత్స పొందుతూ నర్సమ్మ మృతి చెందిందని తెలిపారు. మృతురాలి కుమారుడు యాకయ్య ఇచ్చిన ధరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*కేసముద్రం, ఆగస్టు 2, ప్రభాతవార్త*

కేసముద్రంకు చెందిన కోమటిరెడ్డి రామకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందగా మండల టాక్సీడ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు అసోసియేషన్ సభ్యుడు కూడా కావడంతో కుటుంబ సభ్యులకు అసోసియేషన్ పక్షాన రూ.20వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చిలుమల మహేష్, ఉపాధ్యక్షుడు పింగిలి సంతోష్, కోషాధికారి నాగనబోయిన నర్సయ్య, సిలువేరు గణేష్, గాడిపెల్లి సంతోష్, రావుల అనిల్ పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

*భువనగిరి రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థినులకు రోటరీ క్లబ్ అధ్యక్షులు పలుగుల ఆగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి నేత్ర,దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కేంద్రీయ విద్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వైద్య శిబిరాన్ని, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విద్య, వైద్యం మంచినీరు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, రోటరీ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ, కోశాధికారి ఇటిక్యాల దేవేంద్ర చారి, మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ హనుమంత్ రెడ్డి, గడ్డం జాన ప్రకాష్ రెడ్డి, బాలేశ్వర్, నర్సింగరావు,సత్యనారాయణ రెడ్డి, అశోక్ కుమార్ గౌడ్, రమేష్ బాబు,బండారి శ్రీనివాసరావు, బర్రె జహంగీర్, కూర వెంకటేష్,తంగళ్ళపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలి

### ..వికలాంగులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి

*వలిగొండ ఆగస్టు 2 ప్రభాతవార్త :*



స్థానిక మార్కెట్ చర్చి కాలనీలో వికలాంగుల హక్కుల జాతి వేదిక ఎన్ పి ఆర్ డి టౌన్ కమిటీ సమావేశంలో సభ్యత్వం క్యాంపెన్లో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ వెంటనే ఇవ్వాలని,అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా వికలాంగుల పెన్షన్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష ్యంగా ఉన్నాయని, అర్హులైన వికలాంగులందరికీ పెండింగ్ ఉన్న పెన్షన్లను విడుదల చేయాలని,వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం 2011 నుండి ఇప్పటివరకు 300 రూపాయలు పెన్షన్ ఇస్తుంది. ఇప్పటికీ 300 రెట్లు ధరలు పెంచి వికలాంగులకు పింఛను 300 రూపాయలు మాత్రమే ఇస్తుంది ఈ విధంగా ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, వికలాంగుల నిరుద్యోగులకు బ్లాక్ లాంగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,వికలాంగులకు నిరుద్యోగ భృతి 3016 రూపాయలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లల్లో ఐదు శాతం వాటా కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, వికలాంగులకు స్థలం లేని వాళ్లకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టేయాలని, వికలాంగుల స్వయం ఉపాధి కోసం కేటాయించిన రుణాల యూనిట్ల సంఖ్యను పెంచాలని, అదేవిధంగా గతంలో దరఖాస్తు చేస్తున్న వికలాంగుకు రుణాలను కేటాయించకుండా వారిని మోసం చేయడం తగదని, వెంటనే గతంలో దరఖాస్తు చేసిన వికలాంగులు అందరికీ ఏలాంటి షరతులు లేకుండా యూనిట్లను పెంచి రుణాలను విడుదల చేయాలని, సహాయ పరికరాలు అవసరం ఉన్న వికలాంగులందరికీ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించి అమలు చేయాలని,లేనిపక్షంలో పెద్ద ఎత్తున వికలాంగులను సమీకరించి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## ప్రణాళికా బద్ధంగా బోధన చేయాలి

*కేసముద్రం, ఆగస్టు 2, ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు ప్రణాళికా బద్దంగా పాఠ్యాంశాల బోధన చేపట్టాలని మండల విద్యాధికారి కాలేరు యాదగిరి సూచించారు. తాళ్లపూసపల్లి హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశాల్లో నేర్చుకున్న విషయాలను పాఠశాలలో ఉపయోగించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు పట్ల ఉపాధ్యాయులకు నిర్లక్ష్యం తగదన్నారు. ప్రభుత్వ మార్గదర్శనాలను తప్పక పాటించాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎంలు సిహెచ్ వెంకట్రాంనర్సయ్య, డి వెంకన్న, ఆర్పీలు సునిత, శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**

*మల్హార్ రావు, ఆగస్టు 2, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, వైద్య సేవలు గురించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, శానిటేషన్ పరిస్థితులు, రికార్డుల నిర్వహణ, ఓపి రిజిస్టర్ తదితర అంశాలను సమీక్షి ంచారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది సమయానికి హాజరవుతున్నారా? రోగులకు తగిన వైద్యం అందించబడుతుందా అనే అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలు నాటాలని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్షి ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**- మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్**

**జాయింట్ సెక్రటరీ పడంలాల్ నెగి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



దేవాదుల ప్రాజెక్టుకు సంబంది ంచిన భూసేకరణ పనులు, ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పడం లాల్ నెగి జాయింట్ సెక్రటరీ(మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేషన్) అన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన పడం లాల్ నెగి జాయింట్ సెక్రటరీ( మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేన్) శనివారం దేవాదుల ప్రాజెక్ట్ పనుల పురోగతిని కలెక్టరెట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమయ్యి పనులు ఏఏ పనులు ఏ దశలోఉన్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2,56వేల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు పనులు 85శాతం పూర్తయ్యాయని, త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. మొత్తం 3విడతలుగా చేపట్టిన ఏడు ప్యాకేజిలకు సంబందించిన పనులు త్వరగా అయ్యేలా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ పర్యవేక్షిస్తున్నామన్నారు. సీడబ్ల్యుసీ డైరెక్టర్ శ్రీనివాస్, కేంద్ర జలవనరుల సైంటిస్ట్ గౌతం, ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, ఈఈ ప్రవీణ్, వినయ్‌బాబు, మంగ్లీ లాల్, డిఈ, ఏ.ఈలు పాల్గొన్నారు.




# అన్నదాతకు అండగా ఆదివాసి నవనిర్మాణ సేన

**ఆదివాసీ నవనిర్మాణ సేన సౌజన్యంతో రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు**

**నూతన సాగు పద్ధతులపై అవగాహన కల్పించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు**

**రైతులకు అండగా ఉంటున్న ములుగు జిల్లా వ్యవసాయ శాఖా క్రిస్టల్ కంపెనీ ఆధ్వర్యంలోఎరువులు, పురుగు మందుల వినియోగంపై సలహాలు**

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,*

ఏజెన్సీ లోని మారుమూల ప్రాంతాలలో వివిధ రకాల పంటల సాగుచేస్తూ కొంతకాలంగానకిలీ విత్తనాలు, ఎరువులు పురుగు ముందులు వినియోగంతో ఏజెన్సీ రైతులు మోస పోతున్నారు. వాజేడు వెంకటాపురం మండలాలు కేంద్రంగా నకిలీ మొక్కజొన్న విత్తనాలు సాగు చేసి బాండ్ కంపెనీల బడా మోసాలతో నష్టపోయిన రైతుల పక్షాన పోరాడి, నకిలీ విత్తనాల సాగుతో ఆర్థికంగా నష్టపోయిన రైతులకు అండగా నిలిచిన ఆదివాసి నవనిర్మాణ సేన మరోసారి రైతులకు పంటల సాగు, సస్యరక్షణ మెలకువలు, విత్తన ఎంపిక, ఎరువులు పురుగుమందులు వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించే దిశగా ఓ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ, వ్యవసాయ శాస్త్రవేత్తల సహకారంతో వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన రైతులతో ఆదివాసీ నవనిర్మాణ సేన సౌజన్యంతో పెద్ద ఎత్తున శనివారం రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. రైతులకు వ్యవసాయం పై సమగ్ర అవగాహనా కల్పించిన ఈ కార్యక్రమంలో



వ్యవసాయ అధికారులు, ఆచార్య ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి చెందిన శాస్త్ర వేత్తలతో ఒంటి మామిడి గ్రామంలో ఈ సాంకేతిక సలహాలు అవగాహన సదస్సు నిర్వహించారు.

**సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారం పెరుగుతుంది. వ్యవసాయ శాస్త్ర వేత్త ఆగ్రానమిస్ట్ డాక్టర్ నాగభూషణం.**

వ్యవసాయ శాస్త్ర వేత్త అగ్రానమిస్ట్ డాక్టర్ నాగభూషణం మాట్లాడుతూ వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వరి, మిర్చి, మొక్కజొన్న లో సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. పది నుండీ పదిహేను రోజుల వ్యవధిలోనే వరి నాటుకోవాలని అన్నారు. ముదురు నారు నాటితే అదనంగా ఇరవై ఐదు కిలోల ఎరువులు వేయాల్సి న ఉంటుందని తెలిపారు. అధిక మోతాదులు యూరియా వాడకం వల్ల పంట దిగుబడి తగ్గి తెగుళ్ల సోకటానికి ఆస్కారం ఎక్కువగా ఉంటుందన్నారు. ఎరువులు పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకాన్ని పెంచాలని రైతులకు తెలిపారు.

**పంట పొలాల్లో పక్షి స్థావరాలు ఏర్పాటు చేయాలి.**

**కీటక శాస్త్ర వేత్త డాక్టర్ వీరన్న.**

రైతులు తమ పొలాలలో వేసవిలో లోతైన దుక్కులు దున్నుకోవడం వల్ల తెగుళ్లకు కారణం అయిన పురుగుల గూళ్ళు నశిస్తాయి అన్నారు. వేసవిలో లోతు దుక్కులు దునడం వలన అధిక ఎండవేడికి పురుగుల లార్వాలు అంతరించి పోతాయని కీటక శాస్త్ర వేత్త డాక్టర్ వీరన్న రైతులకు వివరించారు. వేసవిలో లోతు దుక్కులు దున్నుతున్న క్రమంలో భూమిలో నుండి బయటపడే కిటకాలను పక్షులు తింటాయన్నారు. పంట సాగు దశలో పంట చేనులో పక్షి స్తావరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇలా ఏర్పాటు చేయటం వలన పక్షి స్తారాలలో పక్షులు జీవిస్తూ పంటకు హానిచేసి కీటకాలను పక్షులు ఆహారంగా స్వీకరించడం వలన పంటకు జరిగే నష్టం కొంత తగ్గుతుంది అన్నారు.

**రైతుకి అండగా నిలిచిన ఆదివాసి నవనిర్మాణ సేన కృషి మరువలేనిది. అవినాష్ వర్మ, వ్యవసాయ సహాయ సంచాలకులు.**

ఏజెన్సీ రైతుల అభ్యున్నతి కోసం పాటు పడే ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సి ంహా మూర్తి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వాసం నాగరాజు ఎనలేని కృషి చేస్తున్నారని వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ అన్నారు. అందుకు ఆయన వారికీ ధన్యవాదములు తెలిపారు. ఆదివాసీ నవనిర్మాణ సేన సౌజన్యంతోనే వాజేడు వెంకటాపురం మండలాల రైతులతో ఈ సమావేశం సాధ్యం అయిందన్నారు. ఆధునిక పద్ధతులు అనుసరించాలని రైతులను కోరినారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఎక్కడ కొనుగోలు చేసిన రసీదు తీసుకోవాలని సూచించారు.

వ్యవసాయంలో నూతన సాంకేతికత, సస్యరక్షణ సాగు, విత్తన ఎంపిక, ఎరువులు పురుగుమందుల మేలైన ఎంపిక, సాగులో మెలుకువలు కొరకు రైతులకు ప్రతి ఏటా శిక్షణ అవసరం అని ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స . నర్సి ంహామూర్తి అన్నారు. ఆధునిక పద్ధతులు అనుసరించడం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. మూస విధానంలో సాగు అప్పులకు దారి తీస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రైతులకు సరైన శిక్షణ, సాగు మెలుకువలు నేర్పించాలని వ్యవసాయ అధికారులను కోరినారు... క్రిస్టల్ ఎరువులు పురుగు మందుల కంపెనీ తమ కంపెనికి చెందిన ఎరువులు పురుగు మందులు వాడితే అధిక దిగుబడి వస్తుందని కంపెనీ అధికారులు రామకృష్ణ, శ్రీనివాస్, రవి రైతులకు తెలిపారు. తమకు అవగాహనా కల్పించుటకు కారణం అయిన ఆదివాసీ నవనిర్మాణ సేన సంఘానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రాంబాబు, ప్రవీణ్, సుమారు రెండు వందల యాభై మంది పాల్గొన్నారు.

# " పుస్తకాంజలి "

**పుస్తకాలను, భావాలను పంచుకునే ఓ జ్ఞానపథం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

శనివారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా జన్మదినం సందర్భంగా ఓ విశిష్ట కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ ప్రారంభించారు. పుస్తకాంజలి పేరుతో ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాలను పుస్తకాలతో నింపి కళకళలాడే పరిసరాలుగా మార్చే దిశగా కలెక్టర్ అడుగులు వేశారు. ఇందులో భాగంగా జనగామ మండలం యశ్వంతపూర్ ఎంపీయుపీఎస్ పాఠశాలలో పుస్తకాలను బహుకరించి, విద్యార్థులకు పఠనపు అలవాటును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శుభారంభం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లైబ్రరీ పుస్తకాలను ఆసక్తిగా



చదివేలా ప్రోత్సాహించాలన్నారు. పుట్టినరోజులు, వివాహాలు, పదోన్నతులు వంటి శుభసందర్భాలను పాఠశాలలకీ, పిల్లల అభ్యున్నతికీ అంకితం చేస్తూ పుస్తకాల దానం చేయాలని" పిలుపునిచ్చారు. కొన్ని సందర్భాల్లో పాఠశాల లైబ్రరీకోసం ఖర్చుచేసి పుస్తకాలు కొనుగోలు చేయాల్సి న అవసరం ఉండకపోవచ్చుని... ఎందుకంటే చాలామంది ఇంట్లో ఇప్పటికే చదివి ఓమూలన ఉంచిన పుస్తకాలు ఉంటాయని, వాటిని మళ్లీ చదివే అవకాశం లేకపోతే అలాంటి పుస్తకాలను పాఠశాల లైబ్రరీకి అందించగలిగితే, అవి చిన్నారుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని కలెక్టర్ సూచించారు. అంతేకాక, లైబ్రరీలు పిల్లలకు బోరుగా కాకుండా, ఆసక్తి రేకెత్తించే స్థలాలుగా మారాలన్నారు. ఈ దిశగా, అక్కడ రంగుల చిత్రాలతో నిండిన కథల పుస్తకాలు, ఇంగ్లీష్ శబ్ద సంపద (వొకాబులరీ) షీట్స్, నైతిక విలువలతో కూడిన నీతి కథలు, కామిక్స్, పదకోశాలు (డిక్షనరీలు), అలాగే అందరు అంగీకరించే శాస్త్రీయ భావనలతో మూఢనమ్మకాలను తొలిగించే విజ్ఞానశాస్త్ర పుస్తకాలు ఉంటే పిల్లలు మరింత ఆసక్తితో చదవగలరని తెలిపారు. ఇలాంటి లైబ్రరీలు విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించే ప్రక్రియకు మెరుగైన ఆరంభం అవుతాయని, పుస్తకం ఒక్కటీ చదివినా మార్పు మొదలవుతుందన్నారు. ఒక పాఠశాల గోడల్ని దాటి, జీవితాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని, పుస్తకాంజలి కేవలం పుస్తకాలను బహుకరించడమే కాక, చదువు పట్ల నిబద్ధత, భావితరాలకు జ్ఞానం బహుమతిగా అందించాలన్న ఉన్నత సంకల్పానికి ప్రతిరూపం కానున్నదన్నారు. ఎంఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, హెడ్ మాస్టర్ దివాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.